## మంచినీటి కనెక్షన్ మంజూరుకు వినతి

అల్వాల్, మిత్రులారా (ప్రజాదర్బార్): అల్వాల్ సర్కిల్ లోని గుమ్మడి రామచంద్ర రెడ్డి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన త్రాగునీటి కనెక్షన్ సమస్యపై వాటర్ వర్క్స్ విభాగం మేనేజర్ సుజియ్ కు అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటేష్ నాయకత్వంలో జరిగిందని, అసోసియేషన్ పరిధిలో తక్షణమే త్రాగునీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని కోరగా, దీనిపై స్పందించిన అధికారులు సమస్యను పరిశీలించి నెల రోజుల్లో ఎస్టిమేషన్ సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. పద్మిని, అజిత్, అవినాష్ తదితర స్థానికులు పాల్గొన్నారు.


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

మంగళవారం,ఏప్రిల్,07,2026 | పేజీలు : 8


# ఆరోగ్యకరమైన జీవనానికి ఈట్ రైట్ - వాక్.:జిల్లా కలెక్టర్






మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 6: (ప్రజా దర్బార్ )పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకో శరీరానికి వ్యాయామాన్ని అందించు ఆరోగ్యకరమైన సమాజానికి నాంది పలుకు అని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ స్పష్టం చేశారు.పండుగ వాతావరణంలో ఈట్ రైట్ – వాక్99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా, లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి రాందాస్ చౌరస్తా వరకు వాకింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్మెంట్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై పటిష్ట చర్యలు చేపట్టారు. ఈట్ రైట్ ఫైట్ డీసీజ్, హెల్త్, ఫుడ్ సేఫ్టీ, సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఎడ్యుకేషన్, ఫారెస్ట్, పోలీస్ స్పోర్ట్స్, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఇండస్ట్రీస్ జిల్లా పరిషత్,వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది, పాల్గొన్నారు ఈరోజు సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు, ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. రాందాస్ చౌరస్తాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ హెల్త్ వీక్ కార్యక్రమంపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' – 99 రోజుల కార్యాచరణ లో భాగంగా సోమవారం నుండి వారం రోజులపాటు హెల్త్ వీక్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుని శరీరానికి చక్కటి వ్యాయామాన్ని అందించి ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. శరీరానికి. శక్తిని అందించాలంటే ప్రోటీన్స్ తప్పనిసరిగా ఉండాలని ఫైబర్, ప్రోటీన్స్ ఉండే ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవాలి కార్బోహైడ్రేట్స్ ను తగ్గించి తీసుకోవాలన్నారు శరీరానికి ఆహారం ఎంత అవసరమో వ్యాయామం కూడా అంతే అవసరమని చెప్పారు. ఈ హెల్త్ కి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో పనిచేసే ఉత్తమ వర్కర్ లను గుర్తించి,సత్కరిస్తున్నా మన్నారు. .ఏప్రిల్ 8న రక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి, పోషకాహారంపై విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 9న ఎయిడ్స్ నియంత్రణపై రెడ్ రన్ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్ వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే ఎయిడ్స్ నివారణపై కళాజాతలు నిర్వహించి, ఏప్రిల్ 10న హోమియోపతి, ఆయుష్ దినోత్సవం సందర్భంగా కేజీబీవీల్లో, యోగా కేంద్రాల్లో యోగా సాధన చేయించాలని, అలాగే ఆయుష్ పై ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 11న మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై వ్యాస రచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి .సి హెచ్ డాక్టర్ శివ దయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ఓ జో.జి, డీఈఓ విజయ, బి డబ్ల్యు.ఓ హేమ భార్గవి, ఇరిగేషన్ ఈ. ఈ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మత్స్య శాఖ అధికారి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి:అదనపు కలెక్టర్: ఎం. డెవిడ్

ఆసిఫాబాద్ (ప్రజాదర్బార్)ఏప్రిల్ :06 ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి త్వరగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ పట్టణంకు చెందిన బేతి సునంద, ఆసిఫాబాద్ మండలం చోర్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము విజయ తన భర్త మరణించినందున వితంతువు పింఛను మంజూరి కొరకు ధరఖాస్తు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన కమిటే శంకర్ తనకు దివ్యాంగుల పింఛను మంజూరి గురించి దరఖాస్తు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన జాదవ్ రోహిదాస్ తన వ్యవసాయ భూమిలో ఓపెన్ కాస్ట్ లో ముంపునకు గురౌతున్నందున నష్ట పరిహారం చెల్లించాలని ధరఖాస్తు. తిర్యాని మండలం లోని గంభీరావు పేట గ్రామానికి చెందిన లింగం పెల్లి చిన్నమ్మ తన యొక్క పట్టా భూమిని నిషేదిత జాబిత నుండి తొలగించాలని ధరఖాస్తు. రెబ్బెన మండలం నారాయణ పూర్ గ్రామానికి చెందిన మన్నేశీ పల్లి అరుణ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి కొరకు ధరఖాస్తు. కౌటాల మండలం గురుడు పేట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని ధరఖాస్తు.ఈ ప్రజావాణి లో అధికారులు, ధరఖాస్తు దారులు, తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని టౌన్, ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):లి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలు ఏప్రిల్.10,11 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతున్న సందర్భంగా మహాసభ వాల్ పోస్టర్ గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో అరుణోదయ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్నలి మాట్లాడుతూ దోపిడి రాజ్యంపై ఎక్కుపెట్టిన గలమై శ్రామిక వర్గాల వెన్నుతట్టే బలమై ఉదయించిన సర్వ ప్రభాతమే అరుణోదయ సంస్కృతిక సమాఖ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గర్జించిన బండి యాదగిరి వారసత్వాన్ని ఒడిసి పట్టుకొని నక్సల్బరీ ప్రసరించిన నవ కాంతులతో శ్రీకాకుళ జముడికా మోత పార్ణిగ్రహి పాటల స్ఫూర్తితో గోదావరి లోయ ప్రతిఘటన పోరాట ప్రేరణతో అరుణోదయ 1974లో ఆవిర్భవించిందని 52 వసంతాల ఈ సుదీర్ఘ ప్రయాణంలో దోపిడి పీడన అసమానత అణచివేతలకు వ్యతిరేకంగా డప్పుల దరువులు మోగిస్తూ ఉప్పెన తీరుగా ఊరికొస్తూ జనపదాలతో జైతాయాత్ర సాగిస్తుంది.సామ్రాజ్యవాద భూస్వామ్య సంస్కృతులను



ప్రతిఘటిస్తూ నూతన సంస్కృతిని నిర్మించడం కోసం సమస్త పీడిత ప్రజలతో కలిసి భూమి, భుక్తి, విముక్తి పోరాటాలలో ఉద్యమిస్తుందన్నారు. ప్రజా సంస్కృతిక ఉద్యమంలో గరికపాటి రాజారావు మొదలుకొని అరుణోదయ వ్యవస్థాపక అధ్యక్షులు కానూరు వెంకటేశ్వరరావు, అరుణోదయ రామారావు, పల్స బిక్షం, వై వెంకన్న, కోడి శ్రీరాములు, సుబ్బారావు లాంటి అనేకమంది అమర కళాకారులను యాది చేసుకుంటూ అరుణోదయ లక్ష్యంతో ఏకీభవించే సంస్థలను ఐక్యం చేస్తూ అవుతూ కలిసి వచ్చే సంఘాలతో ఐక్యకార్య చరణలు సాగిస్తుందని ఈ సందర్భంలో గత ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిం చుకోనుటకు అరుణోదయ తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 2026. ఏప్రిల్ 10 ,11 తేదీలలో జరుపుకుం టుంది. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా కవులు, కళాకారులు, ప్రజల కు విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా నాయకులు జనగామ బానేష్, శ్రీనివాస్, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కే జ్యోతి, డి బుచ్చమ్మ, సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్, ఐ రాజేశం, జీ మల్లేశం,కొల్లూరు మల్లేష్, మీరు చంద్రయ్య, పి వై ఎల్ జిల్లా నాయకులు కాశిపేట ధర్మేందర్. తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో బీజేపీ ఆవిర్భావ వేడుకలు



బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం బాన్సువాడ బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జెండాను బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిదుర సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్ గజ్జల మహేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి ,బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ,మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, సిద్ది బాలరాజ్, బిజెపి నాయకులు చీకట్ల రాజు, పాశం భాస్కర్ రెడ్డి, శ్యామల శ్రీకాంత్, కొండని గంగారం, శంకర్, మహేందర్, రఘువీర్, నాగరాజు, సాయి రెడ్డి, పురుషోత్తం, మహేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను ప్రారంభించిన సర్పంచ్ తాళ్ళూరి స్వప్న

చింతకాని ప్రజా దర్బార్ ఏప్రిల్ 06...(ప్రతినిధి) చింతకాని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని తెలంగాణ ఉప ముఖ్యమంత్రిడఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో.. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు రూంజ కళావతి ఇంటికి ఈరోజు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ తాళ్ళూరి స్వప్న, కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, మొదటి వార్డు సభ్యులు తోటకూరి హరీష్, కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్, సింగ్ కిషోర్, కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి, నాలుగోవ వార్డ్ సభ్యులు కొత్తపెల్లి నరసమ్మ, గ్రామ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, గ్రామ ఉపాధ్యక్షులు యరమల ప్రసాద్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ,కాసిమాల శ్రీను, సుధాకర్, రవి, లక్ష్మణ్, మేస్త్రి మైబు, కర్లపూడి బాబు, బంధుమిత్రులు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పీపీఎస్ మోటార్స్ లో నూతన రెనాల్ట్ డస్టర్ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 06 (ప్రజా దర్బార్) : భారత దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ రిటైల్ సమూహాల్లో ఒకటైన పీపీఎస్ మోటార్స్ నిజామాబాద్‌లో సరికొత్త రెనాల్ట్ డస్టర్‌ను ప్రారంభించినట్లు పీపీఎస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వీ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వాహనాల డిస్పాచ్‌లు ప్రారంభమయ్యాయని తెలిపారు. రెనాల్ట్ ఇండియా ఈ కొత్త డస్టర్‌ను అధునాతన రెనాల్ట్ గ్రూప్ మాడ్యులర్ ప్లాట్‌ఫామ్(ఆర్జీఎంపీ)పై నిర్మించిందని తెలిపారు. ఇది బలమైన నిర్మాణం, సమర్థత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకుందని చెప్పారు. అసలైన ఎస్ యూవి ఆకృతి, సెగ్మెంట్‌లో ఉత్తమమైన అప్రోచ్, డిపార్చర్ కోణాలు, అధిక గ్రౌండ్ క్లియరెన్స్ వంటి లక్షణాలు ఆఫ్–రోడ్ సామర్థ్యాన్ని బలపరుస్తూ, రోజువారీ వినియోగానికి అనుకూలంగా ఉంటాయన్నారు.




## పొనుగోడు అంగన్వాని5 సెంటర్ లో ఘనంగా పోషక దినం

ప్రజా దర్బార్. నేరేడుచర్ల : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పోనుగోడు గ్రామంలో అంగన్వాని ఐదవ సెంటర్ లో ఆరోగ్య పోషణ దినం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ కటకం వేణు మాట్లాడుతూ పిల్లలకు ఆటపాటలతో చదువుతో పాటు మంచి పోషక మైన ఆహారాన్ని ఇచ్చి వారి విద్య బోధన చేయాలని చిన్నతనం నుంచి మంచి అలవాట్లు మంచి భావాలను వారికి అలవాటు చేయాలని ప్రభుత్వం నుండి వచ్చే గుడ్లు పాలు వారికి సకాలం అందించాలని మాట్లాడారు మరియు అనంతరం అంగన్వాడి కేంద్రం ఆరో సెంటర్ కమిటీ మీటింగ్ హాజరయ్యారు కమిటీ తీన్మానాలు గురించి చర్చ జరిగింది 11 మంది సభ్యులతో ఏ.ఎల్ .ఎం .ఎస్ సి తీన్మానం ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పోషకాహారం పిల్లలకు మరియు బాలిం



తలకు ఎండాకాలంలో వడదెబ్బ బారిన పడకుండా సరైన ఆహారము నీరు తీసుకోవడం సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సి సూచించారు అంగన్వాని ఐదో సెంటర్ టీచర్ కటకం ఉమా, ఆయా భారతమ్మ అంగన్వాడి కేంద్రం ఆరో సెంటర్ టీచర్ పోకల నాగమణి, ఆయా దనమ్మ మరియు బాలింతలు తల్లులు సట్టు సౌజన్య మిడిసిన మెట్ల ,వైష్ణవి, గానుగు శ్రావణి, నేలపట్ల కవిత, దేవులపల్లి భవాని, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో

## గంగన్నగూడ ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి టీవీ అందజేత




కొందుర్గు ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):-విద్యార్థుల అభ్యాసానికి తోడ్పాటు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో సేవా కార్యక్రమాలు అర్థవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహాదేవ్‌పూర్ గ్రామ సర్పంచ్, యువ నాయకుడు బోదంపాటి అనుష రవీందర్ ఆధ్వర్యంలో గంగన్నగూడ ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి టీవీని కానుకగా అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రవీందర్, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఆధునిక సాంకేతిక వనరులతో చదువుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. డిజిటల్ పద్ధతుల ద్వారా పాఠ్యాంశాలపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవచ్చని, ఇది వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యను పొందేందుకు ఇలాంటి సదుపాయాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఎల్ఈడి టీవీ అందజేతతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. వారు రవీందర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఇలాంటి సహాయ సహకారాలు భవిష్యత్తులో కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎంఎల్సీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం గ్రామంలో ఆదర్శంగా నిలిచింది.

# వట్పల్లిలో ఘనంగా బీజేపీ జెండా ఆవిష్కరణ



వట్పల్లి, ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): వట్పల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, భారతీయ జనసంఘ్‌గా ప్రారంభమైన ఈ పార్టీ అంచెలంచెలుగా ఎదిగి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ స్వామి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, దీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అరవింద్ పటేల్, అసెంబ్లీ కో-కన్వీనర్ అనిల్ కుమార్, మండల జనరల్ సెక్రటరీ యాదయ్య, మండల ఉపాధ్యక్షులు యాదగౌడ్ వెంకట్రావు, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సంగమేశ్వర్, అసెంబ్లీ సోషల్ మీడియా కో-కన్వీనర్ సంగమేశ్వర్, సీనియర్ నాయకులు విట్టల్ రావు, రాములు, రాజు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ




ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో ఆహార నిర్వాహకులకు (వంటవాళ్ళు, పాఠశాల/వసతి గృహాల వార్డెన్లు,వంటశాల సిబ్బంది) ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పరిశుభ్రత,భద్రతా ప్రమాణాలు,సరైన ఆహార నిర్వహణ విధానాలు, ఆహారంలో కలిగే ప్రమాదాల గురించి, ముఖ్యంగా రసాయన (జప్తవఎఱఖ్రీ), జీవ సంబంధ (దీఱశీశ్రీశీస్రఱఖ్రీ) హానికర అంశాలు ఎలా ఆహారాన్ని ప్రభావితం చేస్తాయో ట్రైనర్ తెలియజేశారు.అలాగే ఆహారం కలుషితత (జశీఖ్‌ఱఎ-అఱశీఱ) ఎలా జరుగుతుందో,దానిని నివారించే మార్గాలను సూచించారు. ఆహారాన్ని తయారు చేసే వారు తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆప్రాన్,హెడ్ క్యాప్,మాస్క్ వంటి వాటిని ధరించడం ఎంతో అవసరమని తెలిపారు.వంట చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలని,వాడే పాత్రలు శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. ఆహార పదార్థాలను సరిగ్గా నిల్వ చేయడం,వేడి,చల్లని పదార్థాలను వేర్వేరుగా ఉంచడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఆహారాన్ని సరిగ్గా వండడం, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు,ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, ఏబీసీడీఓ రవీందర్,ట్రైనర్ వేణుగోపాల కృష్ణకుక్ లు, వసతి గృహాల వార్డెన్లు, వంటశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



దౌల్తాబాద్ ఏప్రిల్ 6(ప్రజా దర్బార్ )దౌల్తాబాద్ మండల కేంద్రంలో, మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఆవిష్కరించి ఎగరవేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు సీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ అభివృద్ధి, సేవా కార్యక్రమాలపై నేతలు మాట్లాడి భవిష్యత్ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, కోనాయిపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి , బిజెపి నాయకులు మర్కంటి నర్సింలు, మొద్దు రాజు, బోరింగ్ శ్రీనివాస్, పులిగారి స్వామి గౌడ్, కుమ్మరి నరేష్, కుమ్మరి ఆంజనేయులు, రామస్వామి, పాల్గొన్నారు.

## అంగన్వాడీ ' లను సద్వినియోగం చేసుకోవాలి..



దుబ్బాక ఏప్రిల్ 06(ప్రజాదర్బార్) అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, చిన్నారుల భవిష్యత్తుకు మెరుగు పరుచుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అంతుల్ శిరీన్ అన్నారు. సోమవారం రామక్కపేట సెక్టర్ పరిధిలోని చెల్లాపూర్ 3వ అంగన్వాడీ కేంద్రంలో ఈసిసి ఈడే సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ.....అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు, పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ పౌండషన్ ప్రతినిధి భాస్కర్, అంగన్వాడీ-3 టీచర్ ఆకుల కల్పన, ఆయా మణెమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అక్రమ మొరం తవ్వకాలపై సిసిఎస్ పోలీసుల మెరుపుదాడి వాహనాలు స్వాధీనం : పోలీస్ కమీషనర్ వెల్లడి

నిజామాబాద్ ఏప్రిల్ 06: ప్రజాదర్బార్ ప్రతినిధి: పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమ మొరం తవ్వకాలపై మెరుపుదాడి నిర్వహించారు. నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న మూడు టిప్పర్లు, రెండు జెసిబి యంత్రాలు మరియు ఒక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీస్ స్టేషన్



ఎస్ హెచ్ ఓ కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని పోలీస్ కమీషనర్ హెచ్చరించడం జరిగింది

# రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేద్దాం..!

**- జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు- ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!**

హుస్నాబాద్ ఏప్రిల్, 6 ప్రజాదర్బార్ హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లి చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1980లో అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ నాయకత్వంలో దేశ అభ్యున్నతి, పేదల సంక్షేమం, అట్టడుగు వర్గాల పురోగతి కోసం భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. అనేక మంది కార్యకర్తల త్యాగాల ఫలితంగా పార్టీ దేశవ్యాప్తంగా ఎదిగి, ఎన్డీయే ప్రభుత్వ హయాంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రెండు ఎంపీ



స్థానాల నుండి 300కు పైగా ఎంపీ స్థానాలు గెలుచుకుని ప్రజల విశ్వాసాన్ని పొందిన పార్టీగా నిలిచిందని కొనియాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ జెండాను బత్తుల శంకర్ బాబు ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి గాంధీ, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి లను శాలువాలతో సన్మానించారు.

# ప్రేమవతిపేటలో దోమలపై యుద్ధం -- ప్రజల్లో అవగాహనకు ప్రత్యేక కార్యక్రమం

రాజేంద్రనగర్ ఏప్రిల్ 06(ప్రజాదర్బార్)సర్కిల్ పరిధిలోని ప్రేమవతిపేట గ్రామంలో దోమల పెరుగుదలను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగం గా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారి జీనీకాంత్,వార్డ్ సూపర్వైజర్లు ఉదయ్ కిరణ్,లక్ష్మీనారాయణ ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం,చెత్తను సక్రమంగా పారవేయడం,శుభ్రత పాటించడం ద్వారా దోమల విస్తరణను తగ్గించవచ్చని సూచించారు. అలాగే ఎంటోమోలోజీ సిబ్బంది దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ప్రదర్శించి ప్రజల్లో అవగాహన పెంచారు. ఈ సూచనలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు ప్రజలను కోరారు.




## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజా దర్బార్ కరీంనగర్ టౌన్ :కరీంనగర్ నగరంలోని ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి సీనియర్ నాయకుడు తోట సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు, బిజెపి వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటం కు నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్ సంఘ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీ గా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ గా ఆవిర్భవించిందని అన్నారు. పార్టీ అంత్యోదయ సిద్ధాంతం కోసం పనిచేస్తుందని, పార్టీ నిబద్ధత, సేవా భావం తో దేశవ్యాప్తంగా ప్రజల ఆదరణను పొందిందని ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఎదుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు తోట సతీష్, శ్యామ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

కల్వకుర్తి ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్) భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి బిజెపి పార్టీ కార్యాలయం పైన బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దొరి పర్వతాలు పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులలో బిజెపి బూత్ అధ్యక్షులు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం మరియు బూత్ ల వారిగా జరిగిన జెండా ఆవిష్కరణలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ బోడ నరసింహ,జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ లు రామకృష్ణ, శ్రీరాములు, నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, పాలకూర్ల రవి గౌడ్, గంగాధర్, వంశీ నాయక్, పెద్దొరి విజయ్, ధన్నోజు నరేష్ చారి, కుడుముల రాంరెడ్డి, శివాజీ, లక్ష్మీనరసింహ, అరవింద్ రెడ్డి, కూన ప్రవీణ్, వెంకటేష్, కిరణ్ యాదవ్,



# శాత్రాజుపల్లిలో నూతన సబ్‌స్టేషన్‌కు భూమి పూజ



ముత్తారం,ఏప్రిల్06(ప్రజాదర్బార్)తెలంగాణ ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో సోమవారం నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ఈ సబ్‌స్టేషన్ కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు హాజరయ్యారు .ప్రభుత్వ అధికారులు ాజు రాజేంద్రప్రసాద్,సబ్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అంబటి చంద్రమౌళి, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య డైరెక్టర్ బుచ్చం రావు,కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాన్,మాజీ పాక్స్ చైర్మన్ యాదగిరి రావు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్,ముత్తారం గ్రామం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ,యూత్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,కారుపాకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడటానికి ఈ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అపర భద్రాద్రిలో ఘనంగా పుష్పయాగం



ప్రజాదర్బార్ ఇల్లందకుంట : అపర భద్రాద్రిగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం నవకలశ స్నపన, చక్రతీర్థం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూలు, పండ్లు, ఫలహారాలతో అంగరంగ వైభవంగా శ్రీ పుష్పయాగం కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్, ఆలయ సిబ్బంది, మాజీ కమిటీ సభ్యులు, సర్పంచ్ దార సురేష్, కడారి కుమారస్వామి, రామ్ స్వరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# ప్రజావాణికి 253 దరఖాస్తులు

## స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ –06, ప్రజాదర్బార్ ప్రతినిధి : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 67, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి 64, హౌసింగ్ శాఖకు 46, జిల్లా పంచాయతీ అధికారికి 13, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 9, జిల్లా విద్యాధికారికి 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, నీటి పారుదల శాఖ, సెస్ సంస్థ, ఎస్డీసీ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వైద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు మూడు చొప్పున, జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ రిజిస్టార్ సిరిసిల్ల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లకు రెండు చొప్పున, చేనేత చేనేత శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిజిల్లా పౌర సంబంధాల అధికారి, ఈ డీ ఎం, ఆర్ అండ్ బీ అధికారి, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు

# మెకానిక్ ‘బోయ సత్యం’ కుటుంబానికి అండగా నిలిచిన జిల్లా టూవీలర్ మెకానిక్ సంఘం,

అయిజ ఏప్రిల్ 06( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండల కేంద్రంలో చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన మెకానిక్ ‘బోయ సత్యం’అనారోగ్యంతో మృతి చెందిన సాటి మెకానిక్ కుటుంబానికి జిల్లా టూవీలర్ బైక్ మెకానిక్ సంఘం అండగా నిలిచింది. అయిజ మండలం చిన్నతండ్రపాడు గ్రామానికి చెందిన టూ వీలర్ మెకానిక్ బోయ సత్యం ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా సంఘం నాయకులు సోమవారం బాధితుని కుటుంబాన్ని పరామర్శించి, తమ వంతు సహాయంగా 33,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డమీది నాగిరెడ్డి మాట్లాడుతూ.. బోయ సత్యం అకాల మరణం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న మెకానిక్ మిత్రుడి కుటుంబానికి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తమకు ఆపద సమయంలో ఆర్థికంగా చేయూతనిచ్చిన మెకానిక్ బృందానికి సత్యం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, గద్వాల టౌన్ అధ్యక్షుడు సుభాన్, సంఘం సభ్యులు ఇక్బాల్, మధు, హరీష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



# కొందుర్గులో కాషాయ కాంతి -- బీజేపీ ఆవిర్భావ వేడుకలు

## --గ్రామ గ్రామాన కార్యక్రమాలు పార్టీ బలోపేతానికి పిలుపు



కొందుర్గు ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):–కొందుర్గు మండల పరిధిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమాలు చేపట్టి, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణలు, కార్యక్రమాలు, సమావేశాలు, గ్రామస్థులతో పరస్పర చర్చలు నిర్వహించారు. బీజేపీ స్థాపనకు దారితీసిన సిద్ధాంతాలు, పార్టీ ప్రయాణం, దేశాభివృద్ధిలో పార్టీ పాత్ర వంటి అంశాలపై నాయకులు వివరించారు. దేశ సేవే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని, ప్రతి కార్యకర్త అదే స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ఒక సాధారణ రాజకీయ పార్టీ కాదని, దేశ అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్న ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళల భద్రతపై కఠిన చర్యలు --
# వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి: ఎస్పీ మహేష్ బి. గీతే

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 06, ప్రజాదర్బార్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలు, విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్ బృందం నిరంతరం చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తెలిపారు. ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని మహిళలు, విద్యార్థినులకు సూచించారు. మార్చ్ నెలలో షీ టీమ్‌కు అందిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటూ 03 ఎఫ్ఐఆర్‌లు, 04 పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. వేధింపులకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. రోడ్లు, బస్టాండ్లు, విద్యాసంస్థలు, ఉద్యోగ ప్రదేశాల్లో ఎవరైనా వేధింపులకు పాల్పడినా, అనుచితంగా ప్రవర్తించినా లేదా వెంబడించినా వెంటనే స్పందించాలని సూచించా






రు. బాధితులు 8712656425 నంబర్‌కు సంప్రదించాలని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, జిల్లాలోని విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, మహిళా రక్షణ చట్టాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, సామాజిక మాధ్యమాల్లో పరిచయమయ్యే వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



కోదాడ,ఏప్రిల్06(ప్రజాదర్బార్): పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు సోమవారం కోదాడ పట్టణంలో నయా నగర్, శ్రీనగర్ కాలనీ యందు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు ,సదుపాయాలు కంప్యూటర్ విద్య, పాఠశాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలు,ఫ్లెక్సీతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు ను కలిసి 5వ తరగతి పూర్తి చేసిన తర్వాత 6 వ తరగతికి ప్రభుత్వబడి పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరినారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,డి. లింగయ్య, కె.పాండురంగ చారి,సి హెచ్. వేణు కుమార్, సక్రు, శ్రీనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లు భూపాల్ రెడ్డి,నయా నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేత బిటి రణదివే స్ఫూర్తితో ఉద్యమించాలి

## సిఐటియు నాయకులు సాదుల శ్రీనివాస్-కార్మిక ఉద్యమ నేత బిటి రణదివే 36వ వర్ధంతి సభ

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): కార్మిక ఉద్యమనేత బిటి రణదివే స్ఫూర్తితో కార్మిక హక్కులకై ఉద్యమించాలని సిఐటియు నాయకులు సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో బీటీ రణదివే 36వ వర్ధంతి కార్యక్రమం స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాదుల శ్రీనివాస్ పాల్గొని ముందుగా బీటీ రణదివే చిత్రపటానికి పూలమాల వేసి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం తర్వాత కార్మికుల హక్కుల సాధన కోసం హక్కుల కోసం కార్మికులను ఒక తాటిపై తీసుకువచ్చిన మహానేత బీటీ రణదివే అన్నారు. సిఐటియు కార్మిక సంఘం ఏర్పాటు లో ప్రధాన భూమిక పోషించిన నాయకుడు అన్నారు. సిఐటియు జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి సమాజంలో దోపిడీ వ్యవస్థకు వివక్షతకు పోరాడిన మహా నాయకుడు అన్నారు. బొంబాయి టెక్స్టైల్స్ కార్మికుల సమ్మె. ఇండియన్ తిరుగుబాటు



సమ్మె. రైల్వే కార్మికుల పోరాటం. తెలంగాణ సాయుధ పోరాటం లో కార్మిక సంఘ నాయకునిగా మద్దతులో ముఖ్య పాత్ర పోషించి పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడి వ్యవస్థ నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేయాలని పెట్టుబడిదారి సమాజానికి వ్యతిరేకంగా కార్మికులతో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసినా ఘనుడు అన్నారు. ఆయన స్ఫూర్తితో కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న, ఎల్ఐసి నాయకులు తీగలరాజేందర్, పాల బిందెల మల్లయ్య, కోటి, నరసింహారావు, దేశబోయిన రామ్మూర్తి, తౌటం శ్రీనివాస్, రేఖ దేవేందర్, రేఖ సోమయ్య, వద్రె బాలకృష్ణ, ఆఫీస్ సెక్రటరీ మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గోపాలరావుపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

తంగళ్ళపల్లి, ఏప్రిల్ 06(ప్రజా దర్బార్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ నూతన గృహాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులైన రంగు వనజ, బాలయ్య దంపతులు ఈ సందర్భంగా నాయకులను ఆహ్వానించి, తమకు ఇల్లు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పంపిన కానుకను నరసింగం గౌడ్, సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతి, పరశురాం, సునీల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళా నాయకులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సెస్‌పై అసత్యాల బాంబులు:
# బిఆర్ఎస్‌ను కౌంటర్ చేసిన కాంగ్రెస్ నేత భాను

సిరిసిల్ల టౌన్ , ఏప్రిల్ 6, ప్రజాదర్బార్ : సెస్ అంశంపై ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకుడు అన్నల్దాస్ భాను తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం సిరిసిల్లలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన బిఆర్ఎస్ నాయకులపై నిప్పులు చెరిగారు. సెస్ నష్టాల్లో పడటానికి కారణమైన అసలు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని భాను పేర్కొన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే విద్యుత్ నియంత్రణ మండలి మాజీ అధ్యక్షుల ఫిర్యాదుతో సెస్ లైసెన్స్ రీన్యువల్ ఆగిపోయిందని గుర్తుచేశారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా సెస్ పాలకవర్గంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. గత అవినీతి వ్యవహారాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




ఇక ఎన్పీడీసీఎల్ పర్యవేక్షణలో కేవలం మూడు రోజుల్లోనే సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. విద్యుత్ కేటగిరీ మార్పుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సెస్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేస్తున్న ఎన్పీడీసీఎల్ అధికారులకు భాను కృతజ్ఞతలు తెలిపారు.

# కారేపల్లిలో బీటీ రణదీవే, ఎర్ర శ్రీకాంత్ వర్ధంతులు



కారేపల్లి,ప్రజాదర్బార్ ఎప్రిల్ 6 కార్మికుల కష్టాన్ని కార్పొరేట్ కు దోచి పెట్టటానికే మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చిం దని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర అన్నారు. సోమవారం కారేపల్లిలోని హమాలీ అడ్డలో సీఐటీయు నేతలు బీటీ రణదీవే, ఎర్ర శ్రీకాంత్ ల వర్ధంతి ని నిర్వహించారు. అమరుల చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఐక్యత -- పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన సీఐటీయూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్మికోద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించడంలో బీటీఆర్ చేసిన సేవలు అమోఘమన్నారు. ఖమ్మం జిల్లాలో సీఐటీయు విస్తరణకు ఎర్ర శ్రీకాంత్ ఎంతో కృషి చేశారన్నారు. పని గంటల పెంపు, కనీస వేతనాల అమలు, సంఘం ఏర్పాటు హక్కు, సమ్మె హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కార్మికులను బలి పశువులుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా బీటీ రణదీవె, ఎర్ర శ్రీకాంత్ చూపిన పోరాట బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకా ర్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు, హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షు లు ముక్కా సీతారాములు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కేలోతు రవి, రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, సీఐటీయు నాయకులు తురక సంపత్, తిరపయ్య, సైదులు, బాబు, కోటయ్య, నూకల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



మంగపేట, ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురం మండలం లో ఆగి ఉన్న ఇసుక లారీని ఢీకొని ఒక్కరు తీవ్ర గాయాల పాలన సంఘటన ఆదివారం అర్ధరాత్రి తర్వాత జరిగింది. స్థానికులు తెలిపిన వరాల ప్రకారం. మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ గౌరీమియా (52) అనే వ్యక్తి కమలాపురం నుంచి మంగపేటకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. బూర్గంపాహడ్ –ఏటూరు నాగారం ప్రధాన రహదారి పైనుంచి వెళ్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం మరమ్మతుకు నోచుకోని ఇసుక లారీ నిలిపివేశారు. రాత్రి నిలిచి ఉన్న ఇసుక లారీని తప్పించబోయి వెనకవైపు ద్విచక్ర వాహనంతో గోరేమియా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సదరు వృత్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో తీవ్రంగా గాయపడ్డ గోరే మీయను వరంగల్ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు ప్రధమ చికిత్స చేసి పలు రకాల పరీక్షలు నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉంది అని కుటుంబ సభ్యులు తెలిపారు

# మద్దూర్ లో ఘనంగా బిజెపి 47వ ఆవిర్భవ దినోత్సవం




మద్దూర్, మండల్ ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్)మద్దూరు, మండలంలో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ,మద్దూరు మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహభరితంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నాగులపల్లి ప్రతాప్ రెడ్డి, సిపిరి వెంకటయ్య ముఖ్య అతిథులుగా హాజరై, పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు సాధించిన చారిత్రాత్మక ప్రగతిని సమీక్షించారు. ప్రారంభ దశలో రెండు సీట్లతో మొదలైన భారతీయ జనతా పార్టీ, మహనీయుల త్యాగం, క్రమశిక్షణ, అంకితభావం వల్ల నేడు దేశంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా అవతరించిందని వారు స్పష్టం చేశారు.మండల స్థాయిలో పార్టీ విస్తరణకు బలమైన పునాది వేసిన స్థానిక నాయకత్వం, సంస్థాగత వ్యవస్థను సమర్థవంతంగా నడిపిస్తూ, కార్యాచరణలో చురుకుదనం ప్రదర్శిస్తున్న తీరు ప్రశంసనీయమని రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు. వారి సమిష్టి కృషి పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తోందని ప్రత్యేకంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రాము, నాయకులు శ్రీకాంత్, రాములు, వెంకటయ్య, ఉ పాధ్యక్షులు డీకే భరత్, ప్రధాన కార్యదర్శి తలారి సాయిలు, కోశాధికారి రాఘవేందర్, బూత్ అధ్యక్షులు శ్రీశైలం, గడ్డమీది శ్రీనివాస్, కనకప్ప, నరేష్ నాయక్, మైపాల్, ఉమేష్, భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. దేశ సేవనే పరమోన్నత లక్ష్యంగా, సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా, అంకితభావంతో ముందుండాలని నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ కోసం తమ జీవితాలను అర్పించిన మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సేవాభావంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలి

మాడుగులపల్లి( ప్రజా దర్బార్) ఏప్రిల్ 6:- మాడుగులపల్లి మండలంలోని గారకుంటపాలెం, చెరువుపల్లి ,ఇందుగల,గుర్రప్పగూడెం ,ఆగ మోత్కూర్ పాములపాడు చిరుమర్తి ఐకేపి సెంటర్లను ప్రారంభించడం జరిగింది గారకుంటపాలెం ఐకెపి ఐకెపి సెంటర్ను పిడి శేఖర్ రెడ్డి ప్రారంభించారు. చెరువుపల్లి , ఇందుగల పిఎసిఎస్ సెంటర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి ఇన్చార్జ్ ఎంపీడీవో సంగీత ఎమ్మార్వో సరోజ పావని , గుర్రప్పగూడెం ,మోత్కూర్ ,చిరుమర్తి ,పాములపాడు సెంటర్లను ఏటీఎం మధుసూదన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు సంఘం అధ్యక్షురాలు మరియు కాంగ్రెస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్06(ప్రజా దర్బార్):ఏప్రిల్ 6న ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ..,దేశమే ప్రథమం' అనే బలమైన సంకల్పంతో పనిచేసే కార్యకర్తలు కలిగిన భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలోకి అడుగుపెడుతున్న పర్వదినం సందర్భంగా.. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా కోట్లాది కార్యకర్తలు ఉత్సాహంగా జరుపుకుంటున్న ఈ సందర్భంలో, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి కార్యకర్త తమ ఇంటిపై జెండా ఎగరేయాలనే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ కేంద్రంలో సోమవారం ఎస్ఎస్ జిన్నింగ్ ఫాక్టరీ నందు భైంసా బూత్ నెం. 131 వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్ పాండే, లక్ష్మీపురం నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవి, జిల్లా సెక్రటరీ తాడేవార్ సాయినాథ్, భైంసా మున్సిపల్ కౌన్సిలర్ అమోల్, చింతపండు మహేష్, శ్రీకాంత్, అల్లం దిలీప్, సుభాష్, మరియు నాయకులు, మాజీ జెడ్పిటిసి రమేష్ , మాజీ ఎంపీపీ జివి రమణారావు , వెంగల్ రావు , సతీష్ రెడ్డి , కార్తీక్ , గంగయ్య , కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని సగర్వంగా ఆవిష్కరించాను.మాతృభూమి సేవ, సమర్పణ భావమే మా పార్టీ సిద్ధాంతం. 'అంత్యోదయ' లక్ష్యంగా.. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' స్ఫూర్తితో 'వికసిత్ భారత్' సాధనకై మా ఈ ప్రయాణం ఇలాగే అప్రతిహతంగా కొనసాగింది.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి:జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 06 ప్రజా దర్బార్ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన ఉమామహేశ్వరి 54 శాతం వికలాంగతతో పెన్షన్ పొందుతూ ఉండగా, గత కొన్ని నెలలుగా పెన్షన్ నిలిచిపోయినట్లు తెలిపారు. వికలాంగుల సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పునరుద్ధరణ కాలేదని పేర్కొన్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని తెలియజేస్తూ పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం డీఆర్‌డీఓకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బానోతు తోలచంద్ తనకు కంపార్ట్‌మెంట్ నెం. 17లో 5.19 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా బుక్ ఇప్పటివరకు అందలేదని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. సుజాతనగర్‌కు చెందిన సునావత్ కుమార్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని నాలుగు నెలలు గడిచినా మంజూరు కాలేదని, కుటుంబ పోషణ కష్టంగా మారిందని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం జిల్లా పౌర సరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పది గ్రామాల ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ వైద్యశాల లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా రాత్రివేళ



వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ,గ్రామంలో వైద్యశాల ఏర్పాటు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన రాణి పీజీ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని, ఔట్‌సోర్సింగ్‌లో ఉపాధి కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలలో మెనూ ప్రకారం ఆహారం అందించడం జరగడం లేదని గుర్తించినట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, పాఠశాలలు మరియు వసతి గృహాల పర్యవేక్షణ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేపట్టాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వారంలోపల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉన్న లోపాలను గుర్తించి సరిచేయాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారులు హాజరు కాకపోవడంపై గల కారణాలు ఆరా తీసి , ఇకపై తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని స్పందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

పినపాక, ఏప్రిల్ 06, ప్రజాదర్బార్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా



నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు.పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐ నాగబాబు,ఎస్సై శ్రావణ్,సిబ్బంది పాల్గొన్నారు.


## మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానంలో రెండవ రోజు వార్షిక బ్రహ్మోత్సవాలు

అల్వాల్, ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్) : అల్వాల్ పట్టణ పరిధి కానాజిగూడలో వెలసిన మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు పూజా కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకాలు నిర్వహించగా, భక్తులు స్వయంగా హోమాలలో పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు శాస్త్రి మాట్లాడుతూ బ్రహ్మోత్సవ హోమాలలో పాల్గొనడం ద్వారా ఏలినాటి శని, నవగ్రహ దోషాలు తొలగి సకల శ్రేయస్సు కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్యల నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్05(ప్రజాదర్బార్) వేసవి కాలంలో త్రాగునీటి సమస్యల నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం. 08416-235291 కు కాల్ చేయవచ్చని, త్రాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్రాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినదని , ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు పై నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ప్రాంతాల్లో త్రాగునీటి కొరత, పైప్‌లైన్ లీకేజీలు, ట్యాంకర్ సరఫరా లోపాలు వంటి సమస్యలను తెలియజేయవచ్చునని, అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



# ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

# నేటి నుండి ఆరోగ్య వారోత్స వాలు నిర్వహించాలి

## -వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలి - వసతిగృహాలను తరచుగా సందర్శిస్తూ పర్యవేక్షించాలి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్) ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మం దిరంలో అదన పు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాస రావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరి ష్కరిస్తే ప్రజ లు చిన్న చిన్న సమస్యలకే ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండద న్నారు. ఆయా శాఖల అధికారులు క్రమం తప్పకుండా తమ సిబ్బంది తో సమావేశాలు నిర్వహించుకుని తమ శాఖల పరిధిలో వచ్చిన ప్రజా వాణి ఆర్జీలను పరిష్కరిం చాల న్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణా ళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, ఎయిడ్స్, యోగా, తదితర అంశా లపై వారం రోజులపాటు వివిధ కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్న మవకుండా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తగు ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అవగా హన కలిగిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాల యాలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్ర మాల్లో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్ర మాలు నిర్వహించాలని ఆదేశించి నప్పటికీ కొన్ని శాఖల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదన్నారు. సెన్సస్ పై ఆయా మండ లాల సూ పర్వైజర్లు, ఎన్యూమ రేటర్ లకు శిక్షణ ఇవ్వడం జరుగు తుందని సంబంధిత శాఖల అధికా రులు సహకరిం చాలన్నారు.

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు అన్యాయం

## - తీర్పును పునఃసమీక్షించాలి- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి,ఏప్రిల్06(ప్రజా దర్బార్) : బోడుప్పల్ సర్కిల్ ఉప్పల్ డిపోలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో సోమవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు బకాయిలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు అన్యాయమని వెంటనే పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నుంచే ఫీజు బకాయిలు వసూలు చేయాలని తీర్పులో పేర్కొనడం సరైంది కాదని ప్రభుత్వం హామీ ఇచ్చిన తర్వాత ఆ బాధ్యతను తిరిగి విద్యార్థులపై మోపడం పేదల చదువులకు తీవ్ర అన్యాయం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తామని చెప్పి ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించుకున్నారని కానీ ఇప్పటికీ బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాల్సిన చోట, విద్యార్థులపై భారం మోపేలా తీర్పు రావడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉన్నారని, బకాయిల కారణంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని తెలిపారు. పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా రేవంత్ సర్కార్ పనిచేస్తోందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్స్‌ను తక్షణమే విడుదల చేయాలని, లేదంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని పుట్ట లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిన్నబాబు, జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్, శ్రీహరి, భరత్, వంశీ, శ్రీశైలం, బద్రి, సాయి గోపీనాథ్, వెంకట్, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బాన్సువాడ : నసురుల్లాబాద్: ఏప్రిల్ 6 ప్రజాదర్బార్.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు నసురుల్లాబాద్ మండల అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు అన్నారు. సోమవారం నసురుల్లాబాద్ మండలంలోభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సర్పంచ్ రాంగోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ సాయిలు, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సతీష్, మండల ఉపాధ్యక్షులు శేఖర్, అతుకూరు సాయిలు, బూత్ అధ్యక్షులు మల్లేశం, సంతోష్, లక్ష్మణ్, సుధాకర్, పవన్ తదితరులు, పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీఆవిర్భావ దినోత్సవం ఘనంగా

రేగోడు ఏప్రిల్.7 (ప్రజాదర్బార్): మండలం కేంద్రంలోని బిజెపి.మండల అధ్యక్షులు. జై.సతీష్ గౌడ్. సత్యం పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు.మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం దేశ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు దేశభక్తి, సేవా తత్వం, సుశాసనం అనే మహత్తర లక్ష్యాలతో పార్టీని నిర్మించారని గుర్తుచేశారు. వారి త్యాగాలు, కృషి వల్లే ఈరోజు బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా ఎదిగిందనితెలిపారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కృషి ఫలితంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం, అటల్ బిహారీ వాజపేయి నాయకత్వం, ఎల్.కే. అద్వానీ వంటి మహానుభావుల సేవలు పార్టీకి దిశానిర్దేశం చేశాయని అన్నారు. ఈ సందర్భంగా. లక్క పల్లి రాధా కిషన్ చారి మాట్లాడుతూ. ప్రతి కార్యకర్త పార్టీ వ్యవస్థాపకుల ఆశయాలను ఆచరణలో పెట్టి, సమాజంలో చివరి వ్యక్తికి ప్రభుత్వ పథకాలు. అందేలా, సేవ అందించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కట్టుబడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. ఉప కార్యదర్శి. ఏ.నరసింహా చారి. మాజీ అధ్యక్షుడు. ఎస్. వీరన్న. ఆరు ఇటిక్యాల. గ్రామ అధ్యక్షుడు. ఉప్పరి. శివ కుమార్. మరుపల్లి. గ్రామ అధ్యక్షులు మున్నూరు దత్తు. తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7వ వేతన సంఘ జీతాలు వెంటనే చెల్లించాలి

హైదరాబాద్, ఏప్రిల్ 06 (ప్రజా దర్బార్) : రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురియవుతున్న ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్మెంట్ రావడం లేదని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాడం లేదని పనిచేస్తున్న అధ్యాపకులకి గత కొన్ని నెలలుగా జీతాలలో కోతలు పెట్టడం జరుగుతుందని అన్నారు. మరికొన్ని కాలేజ్ లో 2 నుంచి 5 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. భవిష్యత్ దృష్ట్యా ఆలోచించి వారికి జీతాలు చెల్లించే విధంగా, విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలేజీలో ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో ఎక్కడ కూడా అమలు లేదని దీంతో విద్యార్థులు చాలా నష్ట పోతున్నారని అన్నారు. ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాలేజీలో పనిచేస్తున్న ఫ్యాకల్టీకి ఆక్సిడెంట్స్ పాలసీ ఉండాలని ఉందని, అనుకోని సంఘటన జరిగితే అధ్యాపకుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా ఉండాలన్నారు. కానీ అది ఎక్కడ కూడా అమలు చేయక పోవడంతో వారి కుటుంబలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఏఐసిటిఈ నిబంధనల ప్రకారంగా ఉన్న యాక్సిడెంట్ పాలసీని అమలు చేసే విధంగా అధ్యాపకుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# చట్ట సవరణ చేసి దళితులకు న్యాయం చేయాలి

## మాజీ ఎంపీపీ డీసీసీ ప్రధాన కార్యదర్శి పస్కా నరసయ్య, డిమాండ్

ఆర్మూర్ ఏప్రిల్06 (ప్రజా దర్బార్ ) క్రిస్టియన్ మతంలోకి మారిన దళితులకు ఎస్సీ హోదా వర్తించదని సుప్రీం కోర్ట్ చేసిన తాజా వ్యాఖ్యలు దేశంలో సామాజిక న్యాయం పై పెద్ద చర్చకు దారితీసాయి. మతం మారినంత మాత్రాన దళితులపై జరుగుతున్న కుల వివక్ష అంతరించిపోదు అనే వాస్తవాన్ని ప్రభుత్వం మరియు పాలకులు గుర్తించాలి. శతాబ్దాలుగా సామాజికంగా వెనుకబాటుకు గురైన దళితులు మతం మార్చుకున్న తర్వాత కూడా అదే వివక్షను ఎదుర్కొంటున్నారు. అలాంటి పరిస్థితిలో మతం ఆధారంగా ఎస్సీ హోదా రద్దు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ అనే రాజ్యాంగ విలువలను ఇది బలహీనపరుస్తుంది. ఈ అంశం కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు --- ఇది కోట్లాది దళితుల జీవనోపాధి, విద్య, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన విషయం. అందువల్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, మతం మారిన దళితులకు కూడా ఎస్సీ హోదా కల్పించేలా చట్ట సవరణ చేయాలి. కమిషన్లు ఏర్పాటు చేస్తూ కాలయాపన చేయడం కాకుండా, దళితుల న్యాయమైన హక్కులను వెంటనే అమలు చేయాలి. మతం ఆధారంగా దళితుల హక్కులను తొలగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. దళితుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం మేము పోరాటం కొనసాగిస్తాము.



కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేస్తున్నాము అని మాజీ ఆర్మూర్ ఎంపీపీ డిసిసి జనరల్ సెక్రెటరీ పస్కా నర్సయ్య, తెలిపారు.

# మరిపెడ మండలాన్ని డ్రగ్స్ రహిత మండలం గా మార్చాలి

## - సిపిఐ(మం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 6 :- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక ప్రజా సంఘాల భవనంలో కామ్రేడ్ బాణాల రాజన్న అధ్యక్షతానా జరిగిన సమావేశంలో మధు పాల్గొని మాట్లాడుతూ, మరిపెడ మండలంలోని గిరిజన తండాలుగా ఉన్నటువంటి నీళ్లు కుర్తి తండాలు, ఆళ్లగడ్డ తండా, , గమ్య తండా, నేతవత్ తండా, మరీ ముఖ్యంగా మున్సిపాలిటీ కేంద్రం లో ఇలా డ్రగ్స్ మాఫియా విపరీతంగా నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, దీనికి పూర్తిగా అడిక్ట్ అవుతున్నవారు ఇంటర్ నుంచి డిగ్రీ విద్యార్థులు అని తెలియజేశారు, ఎక్స్చేంజ్ అధికారులు, అదేవిధంగా లోకల్ పోలీసులు దీని మీద ఖచ్చితమైన నిఘా పెట్టినప్పటికీ, పూర్తిస్థాయిలో డ్రగ్స్ కంట్రోల్ కావడం లేదని విచారణ వ్యక్తం



చేశారు, ఇప్పటికైనా , ప్రభుత్వ యంత్రాంగం అధికారులు, ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో మరో ప్రజా పోరాటం తప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, మండల కమిటీ సభ్యురాలు ఐద్వా మండల కార్యదర్శి దొంతు మమత, వడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్కి వినతి పత్రం అందజేత

## - జిల్లా కోఆర్డినేటర్ జి. నర్సింహులు ఆధ్వర్యంలో

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్ ):తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి యూనియన్ వినతి పత్రం సమ ర్పించడం జరిగింది జి.నర్సింలు జిల్లా కోఆర్డినేటర్ మరియు ఇటిక్యాల మండలం కోఆర్డినేటర్ ఎం వినోద మాట్లాడుతూ.. అలాగే జిల్లాలోవివిధ గ్రామాలలో వ్యవసాయ కూలి పనిపై ఆధారపడి కూలి పనిచేసి చాలీచాలినంత వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుం టున్న మరియు దారిద్ర రేకున దిగువున ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన అతి స్థిరాస్తి లేనివారు వారికి ప్రభుత్వ మిగులు భూములను పేద కుటుంబాలకు పంపిణీ చేయాలి మరియు ఇంతకుముందు ప్రభుత్వ అసలెంట్ ల్యాండ్ సీలింగ్ భూములు ఎన్నో సంవత్స రాల నుండి పొజిషన్లో ఉండి పంటలు పండించుకుని వారి కుటుం బాలను పోషించుకుంటున్న వారికి ప్రభుత్వము పట్టా చేసి పాసు బుక్కులు వెంటనే ఇవ్వాలి అని నేడు ప్రతి మండలం యూనియన్ సంఘం సభ్యులుతో మరియు భూమిలేని నిరపేదలు అందరితో జిల్లా కలెక్టర్ కి ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వారు జయమ్మ



,సునీతమ్మ, అంజనమ్మ, భీమేశ్వరి, తదితరులు,జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి అందజేసిన డిమాండ్లు ప్రభుత్వ భూమిలో ప్రస్తుతం పొజిషన్లో ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలి భూమిలేని నిరపేద కుటుంబాలను గుర్తించి వారికి వ్యవసాయ భూమి ప్రభుత్వం ఇవ్వాలి రాజ్యాంగ. చెట్టబద్ధమైన పని హక్కును కొనసాగించాలికుటుంబానికి ఒక జాబ్ కార్డు కాదు, ప్రతి కార్మికునికి ఒక జాబ్ కార్డుఇవ్వాలి,ఒక్కొ క్కరికి 200 పని దినాలు ఉపాధి కల్పించాలి,8వ వేతన సంఘం సిఫార్సు మేరకు ఒక రోజు వేతనం కనీసం రూ 920/- గా నిర్ణయించాలి,ఉపాధి హామీ చట్టంలోని అన్ని హక్కులు కూలీలకు అందాలిప్రతి కుటుంబానికి 5 ఎకరాల భూమిని పంచాలి,వ్యవసాయ యోగ్యం , నీటి వసతి కల్పించాలిఅభినందనలతోజీ.నరసింహులు జోగులాం బ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎం వినోద ఇటిక్యాల మండల కార్యదర్శితెలంగాణ వ్యవ సా య వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలు తీర్చాలని నేడు కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 6, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం బీజేపీ చింతల్ డివిజన్ యువ మోర్చా అధ్యక్షుడు కోడి ఆదిత్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఘనంగా నిర్వహించారు. అనంతరం. పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాజా సదానంద్ , జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్ రెడ్డి , రాంసాయి యాదవ్, సీనియర్ నాయకులు రామకృష్ణ, రంగచర్యులు, శంకర్ , దయానంద , నాగరాజు, ఆంజనేయులు యాదవ్, పార్థసారథి రెడ్డి, మల్లయ్య పంతులు, సాయి అన్విక్ చారి, వినయ్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 6, ప్రజాదర్బార్: జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులను గిర్ధావర్ రాం పటేల్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ దేశాయ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయగౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐయిల్వార్ రమేష్,మారుతి షెట్కార్,రాములు సెట్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా పరమో ధర్మ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

అల్వాల్, ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్): అల్వాల్ పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం సేవా పరమోధర్మ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవికాలంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశా చేశామని వారు తెలిపారు. కార్యక్రమాన్ని పీఎస్ అడ్మిన్ ఎస్సై తరుణ్, ఎస్సైలు దేవేందర్, రాఘవేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, సేవా పర్మో ధర్మ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం



కాల్వ శ్రీరాంపూర్,ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):మండల కేంద్రంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను సంపత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ అభివృద్ధిలో బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాత్రను కొనియాడారు.నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పిల్లలమర్రి రాములు,ప్రధాన కార్యదర్శి గరిడే కిషన్నారీల దిలీప్,సముద్రల శ్రీనివాస్,ఓర్పుల శ్రీనివాస్,చొప్పరి సదానందం,దుస్సా సాయి,తిప్పని నరేష్,కుమార్ తదితరులు ఉన్నారు.

# జ్ఞానప్రదాయిని సన్నిధిలో సీఎం మనవడికి అక్షరాభ్యాస పూజలు

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి 6(ప్రజా దర్బార్) :నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పుణ్యక్షేత్రానికి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా అమ్మవారి ప్రత్యేక అక్షరాభ్యాస మండపంలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి , ప్రత్యేక అక్షరాభ్యాస పూజలు జరిపించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు ఆలయంలోని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు అమ్మవారి విశిష్టత చరిత్రను ముఖ్యమంత్రికి వివరించారు. వీరి వెంట డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రామారావు పటేల్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ముధోల్ మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.



# గిరివాణి, ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి/ఏటూరు నాగారం, ఏప్రిల్ 06(ప్రజాదర్బార్): గిరివాణి, ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని



అధికారులకు సూచించారు. గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60, ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, డి డి జనార్దన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటీడీఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న వాణిజ్య సముదాయాలను వేలం వెయ్యొద్దు

## సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి సత్యం,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 6, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న వాణిజ్య సముదాయాలను ఇక్కడ నివాసముంటున్న స్థానికులకే ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో వేలం వెయ్యొద్దని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుండిగల్ మరియు డి .పోచంపల్లి లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సిపిఎం పార్టీ నాయకులు పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది ప్రజలు అనేక సమస్యలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వాటి యొక్క మెంటెనెన్స్ కు ఉపయోగపడే విధంగా వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేశారని దాని ద్వారా వచ్చే ఆదాయంతో లిఫ్టు మరియు ఇతర సౌకర్యాలకు ఉపయోగపడతాయని వాణిజ్య సముదాయాలు నిర్మిస్తే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అతి దుర్మార్గంగా వాణిజ్య సముదాయాలను వేలం వేసి అమ్మే ప్రయత్నం చేస్తుందని తెలిపారు తక్షణమే ప్రభుత్వం ఈ వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలందరిని సమీకరించి ఈ ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తామని వేలంపాటను అడ్డుకుంటామని తెలిపారు ఇప్పటికే వేలంపాటను ఆపాలను కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించామని చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించామని శాసనసభ్యులందరికీ వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ వాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూమ్ వాసులందరికీ జీరో కరెంటు బిల్లు అమలు చేయాలని స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోరారు సిపిఎం



బృందానికి స్థానిక ప్రజలు అనేక సమస్యలు వివరించారు ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజలందరు సమీకరించి పోరాటం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అశోక్ రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు శంకర్ లింగస్వామి సంతోష్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ వీరమల్లు కమల కుమారి శ్రీనివాస్ రవి నాయక్ డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ నాయకులు రహీం రాజేంద్రప్రసాద్ సురేష్ విజయ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లే వారికి హెచ్చరిక -- బట్టుపల్లి పెద్దవాగు వద్ద బోర్డు ఏర్పాటు




కాగజ్‌నగర్, ఏప్రిల్ 6 ప్రజాదర్బార్:కాగజ్‌నగర్ మండలం బట్టుపల్లి గ్రామ సమీపంలోని పెద్దవాగు వద్ద వరుసగా ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం రోజున రూరల్ ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో ప్రమాద సూచిక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ, సరదా కోసం ఈతకు వెళ్లే యువత లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వాగులో లోతు ఎక్కువగా ఉండటం వల్ల అనుకోని ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు, ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని, అనవసరంగా లోతైన ప్రాంతాల్లోకి వెళ్లకూడదని సూచించారు. స్థానికులు కూడా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.ఈ చర్యతో ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్య లక్షణాలు పాటించాలి:జిల్లా కలెక్టర్: హరిత




ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్)ఏప్రిల్: 06 ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా వైద్య కళాశాల,నర్సింగ్ కళాశాల విద్యార్థులు చేపట్టిన-2 కె రన్ ర్యాలీని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోధ్ కుమార్ తో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉ ఒడాలంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలన్నారు. జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి రోజు, నడక, వ్యాయం, చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య చిట్కాలు పాటిస్తే మదు మేహం,రక్త పోటు, క్యాన్సర్, లాంటి వ్యాదులకు దూరంగా వుండవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 నుండి 11వరకు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ర్యాలి కుమ్రం భీం చౌక్ మీదుగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. ఈ కార్యక్రమములో అధికారులు, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు

# అల్వాల్‌లో హిందూ సమ్మేళన ఏర్పాట్లపై సమావేశం



అల్వాల్, ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్ ): అల్వాల్ పట్టణ పరి ధి టెంపుల్ అల్వాల్‌లో ఏప్రిల్ 12న జరగనున్న హిందూ సమ్మేళన కార్యక్రమం ఏర్పాట్లపై సోమవారం వాసవి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో హిందూ సమ్మేళన సమితి ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. సుమారు 20 కాలనీల ప్రతినిధులు పాల్గొని హిందూ ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణపై చర్చించారు. కార్యక్రమానికి ప్రజలు భారీగా హాజరుకావాలని సమితి అధ్యక్షులు బండపల్లి శివ శరణప్ప పిలుపునిచ్చారు. ప్రచార సామగ్రిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, నవీన్, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి, పెద్ది రమేష్, లక్ష్మణ్, మహిళలు అనురాధ, జయ, ప్రణతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,31,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రఫియా బేగం, కోటిరెడ్డి, గుడిపల్లి శిరీష, సుబ్బారావు, లలిత, గుత్తి నాగభూషణం గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంగళవారం తన నివాసం వద్ద మూడు లక్షల యాభై వేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా గార్లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, మోటె శ్రీనివాస్ యాదవ్, గుమస్తా మధుసూదన్, సుజాత, సుధాకర్, మరియు జహంగీర్, రఘు గౌడ్, బురాన్, బాల్ రెడ్డి మరియు లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు,

# సిఈఐఆర్ పోస్టల్ ద్వారా పోగొట్టుకొన్న సెల్ ఫోన్ బాధితునికి అందజేత

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన తోట్ల రమేష్ ఇటీవలి తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోవడం తో కాల్వ శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోస్టల్ ద్వారా పోగొట్టుకొన్న సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి సోమ వారం కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో అందజే శారు. ఈ సందర్భంగా పోలీసు వారు మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లు చోరీకి గురైన,పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్ (సెంట్రల్ ఈక్విమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. చోరీ జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా దొంగతనమైన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని తెలిపారు. చోరి అయిన ఫోన్ ల వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో ఎంట్రీ చేసి రికవరీలో సహాయపడిన సిబ్బందిని ఎస్సై వెంకటేష్ అభినందించారు.పోగొట్టుకున్న తమ ఫోన్ ను రికవరీ చేసి అందించిన ఎస్ఐ కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు,దొరికినట్లయితే వాటిని పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని పోలీస్ వారు తెలిపారు.




# మహాదేవపూర్ ఉర్దూ మీడియం పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ప్రారంభం మరియు టీ-షర్టుల పంపిణీ

?మహాదేవపూర్, ప్రజాదర్బార్, ఏప్రిల్ 06,మహాదే వపూర్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలల్లో నేడు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు గౌరీవేణి మల్లేశంఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో,పాఠశాల సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉచిత టీ-షర్టుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి (వీజూర) పురుషోత్తం రెడ్డి తమ మాతృమూర్తి జ్ఞాపకార్థం రెండు పాఠశాలల విద్యార్థులకు ఏకరూప టీ-షర్టులను వితరణగా అందజేశారు. ఈ టీ-షర్టులను గ్రామ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్షద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీజూర గల సేవా నిరతిని అతిథులు ఉపాధ్యాయ బృందం కొనియాడారు. ఉర్దూమీడియా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వర్ సుల్తానా, యాస్మిన్ ఖానం లు వీజూర గారికి కృతజ్ఞతలు తెలిపినారు?సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం?అనంతరం జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌ను సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు,సం యుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:?మహాదేవపూర్ కేంద్రంలో ఉర్దూ మీడియం విద్యార్థుల కోసం సైన్స్ ల్యాబ్ అందుబాటులోకి రావడం హర్షణీయం.?ప్రయోగాత్మక విద్య ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెరుగుతుందని, మండలం విద్యా రంగంలో ముందుండాలని ఆకాంక్షించారు.?ఉపాధ్యాయులకు అభినందనలు?పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు చొరవ చూపిన ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉ పాధ్యాయులు ఎల్కటి శరత్, రషీద అభినందించారు



# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు పకడ్బందీ చర్యలు. జిల్లాలో (204) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## - రబీ 25-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు. - సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో (204) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో రబీ 25-26 సీజన్ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్లో సుమారు 2 లక్షల 60 వేల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు డిఆర్డిఏ, ఐకెపి, సహకార, వ్యవసాయ, రెవెన్యూ పోలీస్, మెప్మా, గిరిజన కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో కొనుగోళ్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, వచ్చే వారం నుండి జిల్లాలో కొనుగోలను ప్రారంభించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, టాయిలెట్, చైర్స్, వైద్య శిబిరాలు, కల్పించడం జరుగుతుందని, జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా గన్ని సంచులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఐకెపి (52), ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (143), గిరిజన కార్పొరేషన్ కోపరేటివ్ సంస్థ (8), మెప్మా (1), మొత్తం (204), కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ మురళి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిని విజయ, అన్ని విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రమేష్ కుమార్ ప్రమాణ స్వీకారం



మేడిపల్లి,ఏప్రిల్06(ప్రజా దర్బార్) : రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రమేష్ కుమార్ బోడ్డు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన బార్,బెంచ్ పట్ల తన విధులను సద్భావనతో, పక్షపాతం లేకుండా, నిర్భయంగా నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.బార్ అసోసియేషన్ ప్రస్తుత ఉపనిబంధనల పరిధిలో న్యాయవాదుల హక్కులను కాపాడుతూ, న్యాయ వ్యవస్థ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు. బార్,బెంచ్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేయడం తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాదులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై రమేష్ కుమార్ బోడ్డుకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## సర్వే అధికారికి వినతిపత్రం అందజేస్తున్న జానకి నగర్ నాయకులు...

(ప్రజా దర్బార్) చిలుకూరు మండల పరిధిలోనివైకుంఠధామానికి దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలిచిలుకూరు మండలంలోని జానకి నగర్ గ్రామంలో నిర్మించిన వైకుంఠధామానికి దారి లేక నిరుపయోగంగా ఉందని అధికారులు జోక్యం చేసుకొని దారి ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లోసోమవారం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠధామం డంపింగ్ యార్డ్ దారి లేక నిరుపయోగంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ముత్యాలమ్మ గుడి కి వెళ్లే పాతడం కని కూడా పునరుద్ధరించాలని ఆ వ్యక్తి పట్టణంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు అమృనాయక్ బానోతు రవి తదితరులు ఉన్నారు.



## బోడుప్పల్‌లో ప్రధాన రహదారుల అభివృద్ధి వేగం - అజయ్ యాదవ్ పర్యవేక్షణలో పనులు పూర్తి దశకు



మేడిపల్లి,ఏప్రిల్06(ప్రజా దర్బార్) : బోడుప్పల్ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చిలుకా నగర్,చెంగిచెర్ల ప్రధాన రహదారుల పనులు నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ చొరవతో వేగంగా సాగుతూ తుదిదశకు చేరుకోవడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపుతోంది.సోమవారం ఆయన మేడ్చల్ జిల్లా బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్,నాయకులు గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ తో కలిసి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష జరిపి వేగవంతం చేయాలని సూచించారు.రోడ్డు విస్తరణకు ప్రధాన అడ్డంకిగా మారిన విద్యుత్ స్థంభాల సమస్యకు కూడా పరిష్కారం లభించడం గమనార్హం. సంబంధిత అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంతో స్థంభాల మార్పిడి ప్రక్రియ ప్రారంభమై, పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. దీంతో త్వరలోనే ఈ మార్గాలు పూర్తిగా అందుబాటులోకి రానున్నాయి.ఈ రహదారులు పూర్తయిన తర్వాత చిలుకా నగర్ నుంచి చెంగిచెర్ల వరకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. రోజువారీ ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి రానుంది. స్థానిక వ్యాపార కార్యకలాపాలు కూడా వేగవంతం కావడంతో ఆర్థికంగా ప్రాంతానికి లాభం చేకూరనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.భవిష్యత్తులో కూడా బోడుప్పల్ ప్రాంత అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను పక్కగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 6: ( ప్రజా దర్బార్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను జిల్లా అధికారులు పక్కగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంని ర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని, అధికారు లందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, క్షేత్రస్థాయి నివేది కలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 30 ఏళ్లు దాటితే ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి



హైదరాబాద్, ఏప్రిల్, 06 (ప్రజా దర్బార్) : 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికోసారి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏప్రిల్ 07 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ బంజారాహిల్స్‌లో జనరల్ మెడిసిన్ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.గురు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఆయన మాట్లాడుతూ మనకు ఏ సమస్యలూ లేవు, ఆరోగ్యం బాగానే ఉంది అనిపించడం సహజం, కానీ నేటి పరిస్థితుల్లో అదే భావన చాలా మందిని ప్రమాదంలోకి నెడుతోందని అన్నారు. నగరాల్లో పనిచేసే ఉద్యోగులు, బిజీ లైఫ్‌స్టైల్ ఉన్న 30 నుంచి 50 ఏళ్ల మధ్య వయసువారిలో డయాబెటిస్, హై బీపీ, ఫ్యాటీ లివర్ వంటి జీవనశైలి వ్యాధులు ఇప్పుడు 'సైలెంట్‌గా' శరీరంలో పెరుగుతున్నాయని అన్నారు. కేర్ హాస్పిటల్స్ ముందస్తు ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టి స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, అవగాహన కార్యక్రమాలు, కార్పొరేట్ హెల్త్ చెకప్‌ల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించే ప్రయత్నాలు కొనసాగిస్తోందని తెలిపారు.

# కాలాపూర్,రాపోల్ రైతులకు అండగా ఉంటాం

## చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



పరిగి,ఏప్రిల్ 06(ప్రజాదర్బార్ )పంట పొలాలు నాశనం చేసి కేవలం బీడుమూలుగా మార్చేటువంటి ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తి లేదని, భారతీయ జనతా పార్టీ రైతులకు అండగా ఉంటుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కాలాపూర్,రాపోల్ గ్రామాలలో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి వారి యొక్క పట్టా భూములను అసైన్ ల్యాండ్లను తీసుకోవడం కోసం నోటిఫికేషన్ రిలీజ్ చేయడంగ్రామాలలో నిరసన వ్యక్తం చేస్తున్న వారికి మద్దతుగా చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అక్కడికి వెళ్లి రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఇది కచ్చితంగా ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతుల యొక్క అనుమతి లేకుండా కేంద్ర ప్రభుత్వం యొక్క నూతనంగా తీసుకువచ్చిన వంటి ల్యాండ్ అక్వేషన్ అక్ట్ ప్రకారం కాకుండా రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఈ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ల్యాండ్ అక్వేషన్స్ ముమ్మాటికి తప్పు . సరైనటువంటి పద్ధతిలో రైతులను ఒప్పించి వారి యొక్క అనుమతి ద్వారానే భూములను తీసుకోవాలని సుప్రీంకోర్టు యొక్క తీర్పులు ఎన్నో ఉన్నాయని కచ్చితంగా 80 శాతం రైతులు వారి యొక్క పొలాలను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అభివృద్ధి కోసం ఇచ్చినప్పుడు మాత్రమే వాటిని ప్రభుత్వాలు తీసుకొని వివిధ పారిశ్రామికంగా వాడుకునే విధంగా ప్రణాళికలు చేయాలని కానీ ఇలాంటి అనైతికమైనటువంటి రైతులను బజారున ప్రక్రియను ప్రభుత్వం వెంటనే సమీక్షించి అఖిల పక్షాన్ని పిలిచి వారి సమక్షంలో రైతులకు జరిగే మేలును వివరించి వారిని ఒప్పించే ప్రయత్నం చేసే విధంగా చట్టాలు తేవాలని అప్పుడే రైతులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. రైతుల యొక్క పక్షాన భారతీయ జనతా పార్టీ ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రక్రియను రద్దు చేసే విధంగా పోరాటం చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ప్రహ్లాద్ రావు,ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప,మారుతి కిరణ్ ఘనేటి,మిట్ట పరమేశ్వర్ రెడ్డి,ఘనాపూర్ వెంకటయ్య,బండలింటి రామచందర్, బాలకృష్ణ రెడ్డి,అనసూయ, జిల్లా పదాధికారులు, మండల నాయకులు, తదితర బిజెపి పెద్దలు కార్యకర్తలు గ్రామ ప్రజలు రైతులు అందరు పాల్గొన్నారు .

# ఒడేడు గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముత్తారం,ఏప్రిల్06(ప్రజాదర్బార్)ముత్తారం మండలంలోని ఒడేడు గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన హరీష్ రావు మాట్లాడుతూ పార్టీ స్థాపన నుంచి దేశవ్యాప్తంగా సాధించిన విజయాలను గుర్తు చేశారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని,యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి ఐద రవేష్,ఒడేడు గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్,,సీనియర్ నాయకులు పెయ్యాల కుమార్,ఓరుగంటి రవీందర్,బియ్యాని శ్రీనివాస్, ఎర్రం సది తదితరులు పాల్గొన్నారు.



# విలువలు కోలుపోతున్న నేటి సమాజం

## --వృద్ధ ఆశ్రమల్లల్లో తల్లిదండ్రులు --ఇలా చేర్చిన వారి పిల్లలు కర్మ పాలన్నీ అనుభవించాలి







జగిత్యాల, ఏప్రిల్ 06, (ప్రజాధర్బార్) ఈ సమాజంలో వేగంగా మారుతున్న కుటుంబ వ్యవస్థల మధ్య అత్త కొడలుల సంబంధం ఒక ప్రధాన సమస్యగా మారిపోతున్నది ఒకప్పుడు కుటుంబానికి అడ్డంగా నిలిచే బంధం ఇప్పుడు విభేదాలకు మూలంగా మారుతున్నది. ఉదయం మొదలుకుని రాత్రి వరకు ఈ సంబంధంలో ఎదురయ్యే చిన్నచిన్న గొడవలు క్రమంగా పెద్ద సమస్యలుగా మారి కు టుంబాన్ని విడదీసే స్థాయికి చేరుతున్నాయి . పాతకాలంలో అత్తను తల్లిగా, కోడలిని కూతురిగా భావించే సంస్కారం ఉండేది. కానీ నేటి కాలంలో ఆ భావం తగ్గిపోవడంతో పరస్పర అవగాహన లేకపోవడం వల్ల విభేదాలు పెరుగుతున్నాయి. ఉదయం లేవగానే ఇంటి పనులు, పిల్లల సంరక్షణ, ఆర్థిక వ్యవహారాలు వంటి విషయాలలో అభిప్రాయ భేదాలు మొదలవుతాయి. అత్త తన అనుభవాన్నిచెప్పాలనుకుం టుంది, కోడలు తన స్వేచ్ఛను కాపాడుకోవాలను కుంటుంది. ఈ రెండు భావాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రోజంతా అసంతృప్తి కొనసాగుతుంది.ఇంట్లో చిన్న విషయాలపై మొదలైన వాదనలు, మాటల తేడాలు క్రమంగా గౌరవాన్ని తగ్గిస్తాయి. అత్తకు అనిపించేది కోడలు తన మాట వినడం లేదని కోడలకు అనిపించేది అత్త తన స్వేచ్ఛను అడ్డుకుంటుందని. ఈ అనుమానాలు పెరుగుతూ ఒకరికొకరు దూరమవుతారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటంటే, ఇద్దరూ తమ స్థానాన్ని మాత్రమే రక్షించుకోవాలనుకుంటారు కానీ కుటుంబ సమగ్రతను కాపాడాలని ఆలోచించరు.ఇలాంటి పరిస్థితుల్లో కొందరు కుటుంబాలు సమస్యలను పరిష్కరించడానికి కేర్‌టేకర్‌ను నియమించుకుంటున్నారు. ఇంటి పనులు చూసుకునేందుకు, వృద్ధులను చూసుకునేందుకు, పిల్లలను చూసుకునేందుకు కేర్‌టేకర్‌ను ఉంచితే సమస్యలు తగ్గుతాయని భావిస్తున్నారు. కానీ ఇది తాత్కాలిక పరిష్కారమే తప్ప అసలు సమస్యనుపరిష్కరించదు. ఎందుకంటే సమస్య పనుల్లో కాదు, మనసుల్లో ఉంది.కేర్‌టేకర్ ఉన్నా కూడా అత్త కొడలు మధ్య ఉన్న అనుమానాలు, అసూయ, స్వార్థం మారవు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేర్‌టేకర్ పనులు చేసినా, అత్త కొడలు మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది. కేర్‌టేకర్ ఇంట్లో ఉన్నప్పుడు కూడా ఒకరిపై ఒకరు పరోక్షంగా విమర్శలు చేస్తారు. ఇది కుటుంబ గౌరవాన్ని తగ్గించడమే కాకుండా, బయటివారికి కూడా ఇంటి సమస్యలు తెలుస్తాయి. మరింత ప్రమాదకర విషయం ఏమిటంటే, కేర్‌టేకర్ మీద ఆధారపడటం వల్ల కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం పూర్తిగా తగ్గిపోతుంది. అత్తకు కోడలిపై ప్రేమ తగ్గుతుంది, కోడలికి అత్తపై బాధ్యత తగ్గుతుంది. ఇలాంటప్పుడు కుటుంబం ఒక యంత్రంలా మారిపోతుంది పని జరుగుతుంది కానీ ప్రేమ ఉండదు. రోజంతా జరిగే సంఘటనలను పరిశీలిస్తే ఉదయం మొదలైన చిన్న వివాదం మధ్యాహ్నానికి పెద్ద గొడవగా మారుతుంది, సాయంత్రానికి నిశ్శబ్దంగా మారుతుంది, రాత్రికి మనసుల్లో ద్వేషంగా నిలిచిపోతుంది. ఇలా ప్రతి రోజు ఒక కొత్త విభేదాన్ని సృష్టిస్తూ కుటుంబాన్ని నెమ్మదిగా విచ్ఛిన్నం చేస్తుంది.ఈ సమస్యల ప్రభావం పిల్లలపై తీవ్రంగా పడుతుంది. పిల్లలు పెద్దల మధ్య జరిగే గొడవలను చూసి మానసికంగా అస్థిరతకు గురవుతారు. వారికి కుటుంబ విలువలపై నమ్మకం తగ్గుతుంది. భవిష్యత్తులో వారు కూడా ఇలాంటి సంబంధాలను అనుసరించే ప్రమాదం ఉంది. సమాజ పరంగా చూస్తే, అత్తకొడలు సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు, సామాజిక సమస్యలుగా మారుతున్నాయి. విడాకులు పెరగడం, వృద్ధుల నిర్లక్ష్యం, కుటుంబ విభజనలు మొత్తము ఇవి ఈ సమస్యల ఫలితాలే. కేర్‌టేకర్ వ్యవస్థ ఈ సమస్యలను మరింతగా పెంచే అవకాశం ఉంది, ఎందుకం టే అది మనుషుల మధ్య ఉన్న సంబంధాలను యాంత్రికంగా మార్చేస్తుంది.ఈ పరిస్థితి నుండి బయట పడటానికి పరిష్కారం చాలా సులభమైనదే కానీ ఆచరణలో కష్టం. పరస్పర గౌరవం, సహనం, ప్రేమ ఇవే అసలు ఔషధాలు. అత్త కోడలిని తన కూతురిలా చూడాలి, కోడలు అత్తను తన తల్లిలా భావించాలి. కుటుంబంలో ప్రతి ఒక్కరూ తమ పాత్రను గుర్తించి, బాధ్యతను నిర్వర్తించాలి.కేర్‌టేకర్ అవసరం ఉన్నా కూడా, అది సంబంధాలను భర్తీ చేయలేదని గుర్తించాలి. మనుషుల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, గౌరవం ఇవే కుటుంబాన్ని నిలబెట్టే నిజమైన బలం.చివరగా చెప్పాల్సినది ఏమిటంటే అత్తకొడలు సంబంధం ఒక కుటుంబానికి హృదయం వంటిది. అది బలంగా ఉంటే కుటుంబం నిలబడుతుంది, అది బలహీనంగా ఉంటే కుటుంబం కూలిపోతుంది. కేర్‌టేకర్ కాదు, మనసులు కలిస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రతి ఇంటిలో శాంతి నెలకొనాలి అంటే, మాటలకంటే మనసులు దగ్గర కావాలి. అప్పుడు మాత్రమే ఉదయం మొదలైన రోజు రాత్రికి ఆనందంగా ముగుస్తుంది.

ఆరుమూళ్ళ రమేష్/ న్యాయవాది

# ఆరోగ్య సూత్రాలు పాటించి - వడదెబ్బ (వేసవి తాపం) నుండి రక్షణ పొందాలి

**-విద్యా సంస్థలు - జనసాంద్రత ప్రదేశాలలో చలివేంద్రాలు, వైద్య క్యాంపులు-పాఠశాలలు, వసతి గృహాలు, విద్యాసంస్థలలో పనిచేసే సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్): వేసవికాలం సమీపిస్తున్నందున ప్రజలు తగిన ఆరోగ్య సూత్రాలు పాటించి వడదెబ్బ వేసవి తాపం నుండి రక్షించుకోవాలని, జిల్లాలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో వేసవి తీవ్రత తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎక్కువగా నీరు త్రాగాలని, నిమ్మరసం మజ్జిగ అన్ని రకాల పండ్ల రసాలు తీసుకోవాలని, తప్పనిసరి పరిస్థితుల్లో అయితేనే బయటకు వెళ్లాలని గొడుగు లేదా టోపీ తలపాగా వాడాలని, ఎక్కువ శాతం తెల్లటి వర్ణపు కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని, ఇంట్లో నీ తలుపులకు కిటికీలకు జనపనారా లేదా కొబ్బరి నారతో తయారుచేసిన తట్టు కట్టు నీళ్లు చల్లుకోవాలని, కుండలోని నీరు త్రాగడం మంచిదని, మత్తు పానీయాలు తీసుకోరాదని, ముఖ్యముగా ప్రజలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో ఎక్కువగా పని చేయకూడదని అన్నారు. ప్రయాణ సమయంలో మజ్జిగ లేదా నిమ్మరసం వెంట తీసుకోవాలని



సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ చే విద్యాసంస్థలు జనసాంద్రత ప్రదేశాలలో వైద్య శిబిరాలు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ఆర్టీసీ బస్టాండులు, రైల్వే స్టేషన్ ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని, అన్ని విద్యాసంస్థలలో పిల్లలకు తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, పాఠశాల లో పనిచేస్తున్న సిబ్బందికి కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అట్టి ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు వేసవి కాలంలో ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెంబర్ 9441471624లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని వేసవి ఆరోగ్య సలహాలు సహాయాల కోసం ఈ నెంబర్లో సంప్రదించాలని కోరారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులు పరిధిలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాలో స్వచ్ఛమైన త్రాగునీరు మిషన్ భగీరథ ద్వారా అందించాలని, త్రాగునీటి వనరులు, సదుపాయాలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ






మునుగోడు ఏప్రిల్ 6 (ప్రజా దర్బార్) మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిఅ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను సోమవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జక్కల వారి గూడెం, సింగారం గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కల శ్రీను, గ్రామ సర్పంచ్ జక్కల రేవత మహేష్, ఉపసర్పంచ్ పార్వతమ్మ ముత్యాలు, వార్డ్ మెంబర్ శంకర్, జక్కల రేణుక, జక్కల స్వామి, దాసరి విజయ్, కర్నాటి వెన్నెల, జక్కల లింగస్వామి, కర్నాటి శ్రీశైలం, జక్కల స్వామి, దాసరి లింగయ్య, జక్కల లింగయ్య పాల్గొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సింగారం గ్రామానికి చెందిన రావుల జంగులు 42,000/- మరియు తాళ్ల గీత లకు 32,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది.

## ఘనంగా బిజెపి ఆవిర్భవ దినోత్సవం.

ప్రజా దర్బార్/మల్యాల ప్రతినిధి, ఏప్రిల్ 06 జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా పార్టీ జెండా ను మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆవిష్కరించారు...వారు మాట్లాడుతూ 1980లో కేవలం ఇద్దరు ఎంపీ లతో ప్రారంభ మైన పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ మోదీ అమితాషా నాయకత్వం లో మూడు సార్లు అధికారంలోకి వచ్చే లాగే ఎదగడం జరిగింది. ఎందరో మంది కార్యకర్తల కృషి ఫలితంగా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీగా ఎదిగిందని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా ఖచ్చితంగా అధికారం లోకి వస్తుందని అన్నారు.. మల్యాల మండలంలోని 19 గ్రామాలకు గాను 16 గ్రామాల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందని అన్నారు.



## కాంగ్రెస్ నాయకుల అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 06(ప్రజాదర్బార్):- నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యధా రాజ - తదా ప్రజా అంటూ రాష్ట్రంలో మంత్రులు పోటీపడి దోచుకుంటుంటే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయిందని దీనిని అడ్డుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే చట్టాన్ని చేతిలోకి తీసుకునే పరిస్థితి వస్తుందని నోముల భగత్ హెచ్చరించారు .నియోజకవర్గంలో విచ్చలవిడిగా గంజాయి, పేకాట, ఇసుక మాఫియా, బెట్టింగ్ నడుస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అవినీతి పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారని, నియోజకవర్గం లో జరుగుతున్న అక్రమ దందాలను అరికట్టకపోతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరఫున నిలబడి అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారని స్థానిక ఎమ్మెల్యే పై మండిపడ్డారు నోముల. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ హిరే కార్ రమేష్ జీ,7 వార్డు ఇన్చార్జి సయ్యద్ మక్బూద్ , 9వ వార్డు ఇన్చార్జి బత్తుల శేఖర్ బాబు, పదవ వార్డు ఇన్చార్జి కోడా విజయ్, రెండో వార్డు ఇన్చార్జి మహమ్మద్ గని, మాజీ వైస్ చైర్మన్ ఆదాసు విక్రమ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్జున్ నాయక్, శివ,మహేష్ నాయక్, మన్సూర్, నజీర్,రవి, నజీర్,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యం :మున్సిపల్ కౌన్సిలర్ దీన ప్రవీణ్

జిన్నారం, ఏప్రిల్ 6 (ప్రజాదర్బార్):వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని జిన్నారం 18 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దీనా ప్రవీణ్ అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలోని 18వ వార్డులో పెండింగ్లో ఉన్న సిసి రోడ్డు పనులను దీన ప్రవీణ్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. చాలా కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న స్థానికులకు ఈ పనులు పూర్తవడం వల్ల సౌకర్యం కలిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ దీన ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రహదారుల దుస్థితి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సిసి రోడ్డు పనులను ప్రాధాన్యతగా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇకపై కూడా వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, తోట సంజీవ, యనగండ్ల నరేందర్, గోకర్ శ్రీనివాస్ గౌడ్, బాల్ రెడ్డి, శంకరయ్య, పల్నాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు...

## - 14 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన





మహబూబ్‌నగర్, ప్రతినిధి ప్రజా దర్బార్ ఏప్రిల్ 6 : పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. నగరంలోని పలు డివిజన్లలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధులతో అమలు కానున్న ఈ ప్రాజెక్టు కింద మొత్తం 14 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించనున్నారు. తొలి దశలో నాలుగు ట్యాంకుల పనులు ప్రారంభించగా, మిగతా ట్యాంకుల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నగరంలో జనాభా పెరుగుదలతో పాటు తాగునీటి అవసరాలు కూడా పెరుగుతున్నాయని, ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత తీవ్రంగా మారుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికతో ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. "పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. ప్రతి ప్రాంతానికి సమానంగా నీటి సరఫరా అందేలా కృషి చేస్తున్నాం," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రాంతాల వారీగా ప్రాజెక్టులు 12వ డివిజన్ -- వీరన్నపేట 500 KL సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నారు. దీనికి రూ.138.07 లక్షలు ఖర్చు అవుతుంది. - 35వ డివిజన్ -- వీరన్నపేట 1200 KL సామర్థ్యంతో ట్యాంక్ నిర్మాణానికి రూ.129.18 లక్షలు అంచనా వ్యయం. -25వ డివిజన్ -- భగీరథ కాలనీ 1800 ఖూ సామర్థ్యంతో ట్యాంక్ నిర్మాణానికి రూ.360.62 లక్షలు వెచ్చిస్తున్నారు. -31వ డివిజన్ -- హనుమాన్‌పుర 2200 KL సామర్థ్యంతో ట్యాంక్ నిర్మాణానికి రూ.421.74 లక్షలు ఖర్చు చేయనున్నారు. అధునాతన సదుపాయాలు ఈ ట్యాంకులు ఆధునిక ఇంజినీరింగ్ ప్రమాణాలతో నిర్మించబడతాయని, నీటి నిల్వ, శుద్ధి, సరఫరా వ్యవస్థలను సమగ్రంగా అమలు చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామర్థ్యాలను నిర్ణయించినట్లు వెల్లడించారు. పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పొట్లపల్లి వాసికి కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్



హుస్నాబాద్,ఏప్రిల్ 6 ప్రజాదర్బార్ హుస్నాబాద్ వాసి కల్లేపల్లి ప్రశాంత్‌కు డాక్టరేట్‌పొలిటికల్ సైన్స్‌లో విశిష్ట సాధన -- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి ప్రశాంత్‌కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. "ఇంపాక్ట్ ఆఫ్ రిజర్వేషన్స్ ఆన్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ -- ఎ స్టడీ" అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి గాను ఆయనకు పొలిటికల్ సైన్స్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పీహెచ్డీ పట్టా మంజూరు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే రాజేందర్ తెలిపారు. ఈ పరిశోధనను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె రామచంద్రన్ పర్యవేక్షణలో ప్రశాంత్ విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధన కాలంలో ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో 8కు పైగా పరిశోధన పత్రాలు సమర్పించి ప్రతిభను చాటుకున్నారు. కాకతీయ యూనివర్సిటీలోనే ఎం.ఏ, ఎంసీజే చదివిన ప్రశాంత్, ఎం.ఏలో గోల్డ్ మెడల్ సాధించడం విశేషం. సాధారణ గ్రామీణ నేపథ్యంలో ప్రారంభమైన ఆయన విద్యా ప్రయాణం, డాక్టరేట్ సాధనతో ఉన్నత స్థాయికి చేరింది. ప్రశాంత్ డాక్టరేట్ సాధించిన సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ప్రేమ్ కుమార్ నియమకం..

దేవరకద్ర ఏప్రిల్ 6 ప్రజా దర్బార్ : స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశానసారము మండల పరిధిలోని చిన్న రాజమూరు గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా జిల్లా పార్టీ అధ్యక్షులు నియమించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే కు ప్రేమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# యెన్నం హెల్త్ కిట్లు....యెన్నం హెల్త్ కార్డుల పంపిణీ

## -- తల్లి శిశు సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే..

మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ ఏప్రిల్ 6: మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తల్లి-శిశు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన స్వంత నిధులతో నవజాత శిశువుల తల్లులకు "యెన్నం హెల్త్ కిట్"లు మరియు "యెన్నం హెల్త్ కార్డు"లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి మరియు శిశు ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అత్యంత కీలకమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలతో పాటు వ్యక్తిగతంగా కూడా ప్రజలకు అవసరమైన సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. హెల్త్ కిట్‌లలో తల్లి మరియు శిశువుకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ వస్తువులు అందించడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. హెల్త్ కార్డుల ద్వారా తల్లులు, శిశువులకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆసుపత్రి



సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చీమలవారిగూడెంలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం..

కారేపల్లి,ప్రజాదర్బార్ ఎప్రిల్ 6:సింగరేణి మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ చీమలవారిగూడెంలో సోమవారం సీసీ రోడ్ల పనులను సర్పంచ్ ఈసం మూతి వీరస్వామి, సంత ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యలు ప్రారంభిచారు. రేగులగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి గాను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిలు రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో పనులు నిర్వహించటం జరుగుతుందన్నారు. పంచాయతీలోని శివారు గ్రామాలలోని వీధులను సీసీ రోడ్లుగా మార్చటం జరుగుతుందన్నారు. గేటుకారేపల్లి రైల్వే గేటు నుండి అనంతారం గ్రామం వరకు గల రహదారి కంకర తేలి గత కొన్ని ఎండ్లుగా 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దానిని బీటీగా మార్చటానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రూ.20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు పెద్దబోయిన వెంకటనర్సయ్య, చీమల లక్ష్మి, చెవుల భద్రయ్య, ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం...



దేవరకద్ర ఏప్రిల్ 6 ప్రజా దర్బార్ మండల పరిధిలోని అడవి అజిలాపూర్ నందు పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా వస్త్రధారణ ధరించి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ను కొనియాడారు. కరాటే లో శిక్షణ పొందిన విద్యార్థుల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారి విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనంతమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు రాజు, ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు గౌరీ శంకర్, మనీషా, విజయ లక్ష్మి,భీమ్ సేన్, సత్తెమ్మ, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హాజిలాపూర్ లో అనుమానాస్పద మృతి..

దేవరకద్ర ఏప్రిల్ 6 ప్రజా దర్బార్ : దేవరకద్ర మండల పరిధిలోని హాజిలాపూర్ గ్రామంలో వ్యక్తి అనుమానాస్పద మృతి కలకలం రేపింది. గ్రామానికి చెందిన వాకిటి వెంకటేష్ (52) ఆదివారం ఎప్పటిలాగే వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో పొలం దగ్గరకు వెళ్లిన భార్య నరసమ్మకు భర్త కనిపించకపోవడంతో ఆందోళనకు గురై, పరిసర ప్రాంతాల్లో వెతుకుతుండగా సమీప పొలంలో వెంకటేష్ అపస్మారక స్థితిలో పడిపోయి కనిపించాడు. దీంతో ఆమె వెంటనే బంధువులకు సమాచారం ఇచ్చి, చికిత్స నిమిత్తం ఆటోలో దేవరకద్ర లోని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సోమవారం అంత్యక్రియల ఏర్పాట్లలో భాగంగా మృతదేహానికి స్నానం చేయిస్తుండగా గొంతు దగ్గర చిన్న గాయాలు కనిపించడంతో కుటుంబ సభ్యులకు అనుమానంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు.



# బీజేపీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ..





దేవరకద్ర ఏప్రిల్ 6 ప్రజా దర్బార్ బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండాను సోమవారం రాత్రి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు.
అనంతరం ప్రశాంత్ రెడ్డి, పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ దేశ సేవనే ధ్యేయంగా, భరత జాతి గౌరవాన్ని కాపాడే సంకల్పంతో, ఎందరో మహనీయులను దేశానికి అందించిన, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్టీ అభిమానులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, ఓబీసీ కన్వీనర్ దేవన్న సాగర్, మాజీ జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, సత్యనారాయణ, రాచాలరాజు,అరవింద్,విద్యాసాగర్ గోపన్ పల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్, ఉప సర్పంచ్ కోట్ల జ్యోతి, సీనియర్ నాయకులు ఉప్పరి చిన్న వెంకటేష్, నందీశ్వర్ రెడ్డి, సీన్ రమేష్ ఉప్పరి రాములు సాగర్, బి పరమేష్, యు సత్తన్న, వనం సురేష్, రవి, కృష్ణమోహన్, శశికిరణ్, గొల్ల శివకుమార్, దేవి మదన్ రెడ్డి, పి రవి,యు శ్రీను, ఎస్ రంజిత్ కుమార్ రెడ్డి, యు కృష్ణ సాగర్, కే సురేందర్ రెడ్డి, బన్నీ, గొల్ల నాగరాజు, అభిలాష్ రెడ్డి, మరియు బిజెపి కార్యకర్తలు సత్యంసాగర్,శ్రీను,రవి,తదితరులు పాల్గొన్నారు. నిర్ధారించారు. సోమవారం అంత్యక్రియల ఏర్పాట్లలో భాగంగా మృతదేహానికి స్నానం చేయిస్తుండగా గొంతు దగ్గర చిన్న గాయాలు కనిపించడంతో కుటుంబ సభ్యులకు అనుమానంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు.

# విజయ్ డైరీ మరో ముందడుగు - పాల ఉత్పత్తుల కేంద్రం ప్రారంభం






మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ ఏప్రిల్ 6: మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ బండమీదిపల్లిలో విజయ్ డైరీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాల పదార్థాల ఉత్పత్తుల కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,మేయర్ శ్రీమతి గుమ్మల మమత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం విజయ్ డైరీ యాజమాన్యాన్ని అభినందిస్తూ, పాల ఉత్పత్తి రైతులకు అండగా నిలిచి వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు మంచి మార్కెట్ లభించి, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, కార్పొరేటర్లు కిషన్ నాయక్, పెద్ద గొల్ల నర్సింహులు, తిరుమల వెంకటేష్, యాదగిరి, మోసిన్, ముజీబ్, నాయకులు మైత్రి యాదయ్య, శ్రీనివాస్ యాదవ్, మోహిజ్, రైతులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్

చిట్యాల ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్) చిట్యాల మండల నూతన తహసీల్దార్‌గా ఎం.విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.గతంలో నల్గొండ కలెక్టరేట్ లో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించి చిట్యాల మండలానికి బదిలీపై వచ్చారు.గత కొద్ది నెలలగా తహసీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో డిప్యూటీ ఎమ్మార్వో విజయ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు.ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన తహసీల్దార్ కు డిప్యూటీ తహసీల్దార్ బి విజయ,ఆర్ ఐ జానీ షరీఫ్,ఏఆర్ ఐ అమర్నాథరెడ్డి, పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదలకు గృహ హక్కు సాధనలో ముందడుగు షషాబ్ గుట్టలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా దర్బార్ ఏప్రిల్ 6: మహబూబ్ నగరం లోని షాషాబ్ గుట్టలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , ముఖ్య అతిథిగా హాజరైన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గృహవసతి కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత గా కొనసాగుతోందని, ప్రతి అర్హత గల కుటుంబానికి సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా సమాజంలోని బలహీన వర్గాలకు భద్రమైన నివాసాన్ని కల్పించడం జరుగుతోందని, ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు షబ్బీర్ అహ్మద్, పెద్ద గొల్ల నర్సింహులు, కిషన్ నాయక్, సల్మాన్, నాయకులు మైత్రి యాదయ్య , సతీష్ కుమార్, మోయిాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ జారీ

## - నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ-

## సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక





హైదరాబాద్, ఏప్రిల్ 6 : జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖా స్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్ద ని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులై న జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు.

అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



(ప్రజాదర్బార్ /మహబూబునగర్)ప్రజావాణి లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుశువుగుప్త పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల నుండి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆన్లైన్ ద్వారా ప్రజావాణిలో తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్న చింతకుంట మండలం తహసిల్దార్ తో మాట్లాడుతూ మండలానికి సంబంధించిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ వెంటనే వాటిని పరిశీలించి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 107 ఫిర్యాదులను అధికారులు నమోదు చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్బి హరిప్రియ, డి ఆర్ ఓ రామిరెడ్డి, జడ్పీ సీఈవో ఇన్చార్జి డిపిఓ వెంకటరెడ్డి, ఆర్డీవో నవీన్, డి ఆర్ డి ఓ నర్సింలు, జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్




చిట్యాల ఏప్రిల్ 06 (ప్రజాదర్బార్) చిట్యాల మండల నూతన తహసీల్దార్‌గా ఎం.విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.నల్లగొండ కలెక్టరేట్ లో ఎన్నికల విభాగం సూపరిండెంట్ గా విధులు నిర్వర్తించి చిట్యాల మండలానికి బదిలీపై వచ్చారు.గత కొద్ది నెలలగా తహసిల్దార్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో డిప్యూటీ ఎమ్మార్వో బి.విజయలక్ష్మి ఇంచార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు.ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నూతన తహసీల్దార్ కు డిప్యూటీ తహసీల్దార్ బి.విజయ,ఆర్ ఐ జానీ షరీఫ్,ఏఆర్ ఐ అమర్నాథరెడ్డి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన వార్డు సభ్యులకు శక్తివంతమైన పాలన దిశగా శిక్షణ:జైనూర్లో రెండో విడత ప్రారంభం

జైనూర్,ప్రజా దర్బార్ న్యూస్, ఏప్రిల్ 6: గ్రామ పంచాయతీల్లో సమర్థవంతమైన పాలనను బలోపేతం చేయడం లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జైనూర్ ఎంపిడివో సుధాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామపంచాయతీ లకు చెందిన కొత్త వార్డు సభ్యులకు రెండు విడతలుగా శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. మొదటి విడత విజయవంతంగా పూర్తవగా, ఇప్పుడు రెండో విడత శిక్షణ ప్రారంభమైందన్నారు. ప్రతి సభ్యుడు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. శిక్షణలో భాగంగా టిఓటిలు వార్డు సభ్యులకు వారి హక్కులు, బాధ్యతలు ,పంచాయతీ రాజ్ చట్టాల ప్రాముఖ్యత,గ్రామ సభల నిర్వహణ విధానం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శశికుమార్,సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మోహన్, శిక్షణ నిర్వాహకులు హరీష్, విలాస్,సంతోష్,ఎండి అజర్ అలీ,మండ లంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన నూతన వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటే వన మహోత్సవం ప్రణాళికను సిద్ధం చేయండి

## సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ కృషి గుప్తా

(ప్రజాదర్బార్ /మహబూబునగర్) మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమానికి కార్యక్రమానికి ఇప్పటినుండే ముందస్తు ప్రణాళికను ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వన మహోత్సవం కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ, జిల్లా అటవీ శాఖ, ఇతర అధికారులు కలసి సమగ్ర ముం దస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది జిల్లాలో 58 లక్షల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ లక్ష్యం 100 శాతం పూర్తి చేసేందుకు సమగ్ర ముందస్తు ప్రణాళిక ఎంతో అవసరమని అన్నారు. నర్సరీలలో సరిపడా మొక్కలు పెంచడం, మొక్కలు నాటే ఎందుకు ఖాళీ స్థలాలు గుర్తించడం, గుంతలు తవ్వడం, మొక్కల కు నీటి సౌకర్యం కల్పించడం, నాటిన మొక్కలు కాపా డేందుకు చర్యలు తీసుకోవడం, తదితర విషయాలను ముందుగానే ప్రణాళిక చేయాలని చెప్పారు. గతంలో నాటిన మొక్కల స్థితిపై సర్వే నిర్వహించాలని, నాటిన మొక్కలలో ఎన్ని మొక్కలు ఉన్నాయి, ఎన్ని చనిపోయాయి తదితర విషయాలపై నివేదిక తయారు చేయాలని సూచించారు. అలాగే 2027- 28 సంవత్సరానికి కూడా ముందస్తు ప్రణాళి కను సిద్ధం చేయాలని తెలిపారు. తడి భూముల గుర్తింపు: జిల్లాలో తడి భూములు (వెట్ ల్యాండ్) గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్లు, సాగునీటి, అటవీ శాఖల తో సమన్వయం చేసుకొని ఎఫ్ టి ఎల్ లెవెల్ ఏరియా స్టేట్మెంట్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పంపించాలని ఆదేశించారు. జిల్లాలో 2.5 హెక్టార్ల కంటే విస్తీర్ణం ఉంటే చెరువులను గుర్తించి పరిరక్షిం చాలని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మహబూబ్ నగర్ పట్టణం లోని పెద్ద చెరువు, మహమ్మదాబాద్ చెరువును గుర్తిం చినట్లు జిల్లా అటవీ అధికారి తెలిపారు. స్టేట్మెంట్ పంపించాలని, అటవీ శాఖ నోటిఫికేషన్ ప్రతిపాదనలు రూపొందిస్తుందని తెలిపారు. జనగణన 2027 లో భాగంగా యాన్యు మరేటర్లు, సూపర్వైజర్లకు చార్జి అధికారులు సోమవారం లాగిన్ లు రూపొందించాలని కలెక్టర్ కుష్బూ గుప్తా




ఆదేశించారు. మండల స్థాయిలో మంగళవారం, బుధవారం ఎంపీడీవో, ఎం ఆర్ ఓ, పంచాయతీ కార్య దర్శి, మండల గణాంక శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి 700 నుంచి 800 జనాభా యూనిట్లుగా విభజించి, రెవెన్యూ గ్రామం, హ్యాపీ టేషన్ వారీగా ఎన్యుమరేషన్ బ్లాక్ లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈనెల 18న శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జనాభా గణన 2027 లో భాగంగా మే నెలలో తొలి దశ హౌస్ లిస్టింగ్, ఎన్నిమరేషన్ కు సన్నాహక కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు. ఎన్. ఆర్. ఇ. జి. ఏ పనుల కోసం కార్మికుల సమీకరణ: ఏప్రిల్ 2026 మే నెలలో ఐదు నుంచి ఆరు లక్షల మెన్ డేస్ (పని దినాలు) లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫేస్ రికగ్నైజర్ యాప్ ద్వారా 100% హాజరు నమోదు చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ, డి ఆర్ డి ఓ నరసింహులు, సి పి ఓ రవీందర్, డి ఎఫ్ ఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పురిటి నొప్పులతో బాధపడుతున్న ప్రయాణికురాలికి సహకరించి సుఖ ప్రసవం జరిపించిన టికెట్ చెకింగ్ స్టాఫ్

## - విజయవాడ డివిజన్ పరిధిలో అన్నవరం స్టేషన్ దాటిన తరువాత ఘటన- రైలు నెంబర్ 13352 (అల పూజ- ధన్బాద్ ఎక్స్ప్రెస్) లోసుఖ ప్రసవానికి సహకరించిన రైల్వే సిబ్బంది- సిబ్బందిని అభినందించిన డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా




(ప్రజాదర్బార్/విజయవాడ) దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ డివిజన్ మరోసారి అద్భుతాన్ని సృష్టించింది. అనుకోకుండా అకస్మాత్తుగా పురిటి నొప్పు లు వచ్చి బాధపడుతున్న మహిళ కు సపరియలు చేసి సుఖ ప్రసవం జరిగేలా చేసిన టికెట్ చెకింగ్ సిబ్బంది మానవీయ సంఘటన ఇది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ డివిజన్ మరోసారి అద్భుతాన్ని సృష్టించింది. టికెట్ చెకింగ్ స్టాఫ్ పని టికెట్లు పరిశీలించే పని అయినప్పటికీ.. వివరాలలోకి వెళితే ఏప్రిల్ 5,2026 న ఒక నిండు గర్భిణి మహిళ రైలు నెంబర్ 13352 ( ఆల పూజా- ధన్బాద్ ఎక్స్ప్రెస్) లో ప్రయాణిస్తోంది. ఉన్నట్టుండి ఆ మహిళకు పురిటి నొప్పులు ప్రారంభ మయ్యాయి. నొప్పులు తీవ్రం కావడంతో ఆ మహిళ కుటుంబ సభ్యులు రైల్వే అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన టికెట్ చెకింగ్ స్టాఫ్ అన్నవరం స్టేషన్ నొప్పులు రావడంతో విధి లేక ఆ మహిళ కుటుంబ సభ్యులు రైల్వే అధికారులకు తెలియజేయగా వారు ఆ మహిళ సుఖ ప్రసవానికి కావలసిన ఏర్పాట్లు చేసి కాన్పు నిర్వహించారు. దీంతో ఆ మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తమది టికెట్ చెకింగ్ విధి అయినప్పటికీ ప్రయాణికుల భద్రతే ముఖ్యంగా భావించిన ఆ రైల్వే అధికారులు వెంటనే స్పందించి సుఖ ప్రసవం కావడానికి కావలసిన ఏర్పాట్లు చేశారు. ఇందులో ప్రముఖంగా టిటిఐ జి జ్యోతి ప్రత్యక్షంగా ఆ మహిళలకు సపర్యాలు చేయగా సీసీటీసీ బిపిల్ కుమార్ ,జుబేర్ ఖాన్ లు వారికి పరోక్షంగా సహకరించారు. ఆ తర్వాత వారు ప్రభుత్వ ఆంబులెన్స్ ను ఏర్పాటు చేసి ప్రాథమిక చికిత్సలు అందించారు. విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఈ విషయంలో స్పందిస్తూ మానవతా దృక్పథంతో రైల్వే సిబ్బంది అందించిన అద్భుతమైన సహకారానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ చర్యల వల్ల భారతీయ రైల్వే పై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందని అన్నారు. రైల్వే శాఖలో పనిచేస్తున్న ఏ శాఖ ఉద్యోగి అయినా ఇలాగే స్పందించి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించడం ఉత్తమ లక్షణం అని దీనిని ఇక ముందు కూడా కొనసాగించాలని అన్నారు.

